


'రాజముద్ర' తెలుగు దినపత్రికలో
ప్రకటనల కోసం సంప్రదించగలరు
సెల్ : 9182 474 575



www.rajamudranews.com

# అక్షర రాజముద్ర

ప్రతి అక్షరం - ప్రజల కోసం | తెలుగు దిన పత్రిక

AKSHARA RAJAMUDHRA | RNI No: TELTEL/2024/86684

| మేడ్చల్-మల్కాజ్‌గిరి | సోమవారం | 09.03.2026 | సంపుటి: 3 | సంచిక: 37 | పేజీలు : 8 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| MEDCHAL-MALKAJGIRI | MONDAY | 09.03.2026 | V0LUME : 3 | ISSUE : 37 | PAGES: 8 | COST: 2/- |



## విలేకరులు కావలెను

'రాజముద్ర' తెలుగు దినపత్రికలో పని చేయుటకు జిల్లాలు మరియు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. తెలుగు భాషలో ప్రావీణ్యం, ప్రజా సమస్యలపై పోరాట స్ఫూర్తి, సమస్యలపై గళమెత్తగల వ్యక్తిత్వం, కలంతో ప్రశ్నించే ధైర్యం ఉన్నవారికి ఆహ్వానం పలుకుతోంది.

సంప్రదించాల్సిన చిరునామా..

సెల్ : 9182 474 575




# టీమిండియా తీన్మార్

## చరిత్ర సృష్టించిన భారత జట్టు
## మూడోసారి టీ20 వరల్డ్ కప్ సొంతం

టీ20 ప్రపంచకప్ ఫైనల్లో టీమిండియా మరోసారి విశ్వరూపం చూపించింది. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా ఆదివారం జరిగిన తుది పోరులో న్యూజిలాండ్‌ను చిత్తుచేసి విశ్వవిజేతగా నిలిచింది. ఈ విజయంతో భారత్ సరికొత్త చరిత్ర సృష్టించింది. 2007, 2024 తర్వాత ఇది టీమిండియాకు మూడో టీ20 వరల్డ్ కప్ కావడం విశేషం. మూడు సార్లు టీ20 వరల్డ్ కప్ గెలిచిన తొలిజట్టుగా టీమిండియా రికార్డు నెలకొల్పింది. దాంతోపాటే, ఆతిథ్య జట్టు వరల్డ్ కప్ నెగ్గడం కూడా ఇదే తొలిసారి. అంతేకాదు, టీ20 ప్రపంచకప్ చరిత్రలో డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగి, టైటిల్‌ను నిలబెట్టుకున్న తొలి జట్టుగా టీమిండియా రికార్డులకెక్కింది. సొంతగడ్డపై జరిగిన ఈ మెగా ఫైనల్లో భారత్ ఏకంగా 96 పరుగుల తేడాతో న్యూజిలాండ్‌పై ఘన విజయం సాధించి ట్రోఫీని ముద్దాడింది.

## కొత్త హంగులతో తెలంగాణ శాసన మండలి భవనం

నూతన భవనాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి
రూ.30 కోట్లతో పాత భవనాన్ని ఆధునీకరించిన ప్రభుత్వం
ఈసారి బడ్జెట్ సమావేశాలు ఈ భవనంలోనే నిర్వహణ

2లో..



## 30 నెలల్లో 'పాలమూరు' పూర్తి

- ప్రాజెక్టుల భూ సేకరణ కోసం రూ.5 వేల కోట్లు
- ఎంత ఖర్చయినా సరే.. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ప్రాజెక్టులు పూర్తి చేస్తాం : మంత్రి ఉత్తమకుమార్ రెడ్డి



2లో..

## 'ఫ్యూచర్ రెడీ' పోలీసింగ్

- రోల్ మోడల్‌గా తెలంగాణ
- భవిష్యత్తు సవాళ్లను ఎదుర్కొనేందుకు 'ట్రిపుల్ టీ' వ్యూహం
- నేరాలు జరగకముందే అడ్డుకునేలా 'ప్రెడిక్టివ్ పోలీసింగ్'కు ప్రాధాన్యం
- తెలంగాణ పోలీస్ ఆఫీసర్స్ రిట్రీట్ 2026'లో మంత్రి శ్రీధర్ బాబు



**హైదరాబాద్, మార్చి 8:**

హైదరాబాద్ 'ఫ్యూచర్ రెడీ' పోలీసింగ్లో తెలంగాణను దేశంలోని ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా నిలపాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల బాబు అన్నారు.

2లో..




## త్వరలోనే ఉచిత స్కూటీలు

- విద్యార్థినులకు ఉచితంగా ఎలక్ట్రిక్ స్కూటీల పంపిణీ
- 2026 డిసెంబర్ నాటికి హైదరాబాద్‌లో 100 శాతం ఎలక్ట్రిక్ బస్సులు
- నగరంలోని డీజిల్ బస్సులు జిల్లాలకు తరలింపు
- ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోలుపై జీరో ట్యాక్స్ విధానం
- ప్రజాభవన్‌లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని విద్యార్థినులకు తీపి కబురు అందించారు. చదువుకునే ఆడబిడ్డల ప్రయాణ కష్టాలను తీర్చడంతో పాటు, వారిని ప్రోత్సహించే దిశగా ప్రభుత్వం తరపున ఉచితంగా ఎలక్ట్రిక్ స్కూటీలను పంపిణీ చేయనున్నట్లు ప్రకటించారు. ప్రజాభవన్‌లో ఘనంగా జరిగిన మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న సీఎం.. మహిళా సాధికారతకు సంబంధించి పలు కీలక నిర్ణయాలను వెల్లడించారు. ఎన్నికల హామీ మేరకు... త్వరలోనే ఈ ఉచిత స్కూటీల పథకాన్ని అమలు చేస్తామని స్పష్టం చేశారు.

2లో..

## జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు

జర్నలిస్టులందరికీ ఎలాంటి, న్యాయ చిక్కులు లేకుండా న్యాయనిపుణలతో చర్చించి అందరికి ఇళ్లస్థలాలు ఇచ్చుకుందామని మహిళా దినోత్సవం సందర్భంగా టికి వెళ్ల ఈ శుభవార్త చెప్పండని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తాను సీఎంగా అయిన తర్వాత జర్నలిస్టులకు ఇచ్చిన ఇళ్ల స్థలాల విషయంలో సుప్రీం కోర్టు అభ్యంతరాలు చెప్పిందని, న్యాయ పరమైన చిక్కుల్లేకుండా వాటిని పరిష్కరించుకుందామని స్పష్టం చేశారు.

# కొత్త హంగులతో తెలంగాణ శాసన మండలి భవనం

**నూతన భవనాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి**
**రూ.30 కోట్లతో పాత భవనాన్ని ఆధునీకరించిన ప్రభుత్వం**
**ఈసారి బడ్జెట్ సమావేశాలు ఈ భవనంలోనే నిర్వహణ**

హైదరాబాద్, మార్చి 8 : తెలంగాణ శాసనమండలి సమావేశాలు కూడా ఇకపై అసెంబ్లీ భవనంలోనే జరగనున్నాయి. ఈ నెల 16న ప్రా రంభం కానున్న బడ్జెట్ సమావేశాల నుంచే ఇది అమల్లోకి రానుంది. ఈ మేరకు అసెంబ్లీ భవనంలో పునరుద్ధరించిన మండలి సమావేశ మందిరాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ఆదివారం ప్రారంభించారు. అనంతరం ఆ మందిరానికి అనుబంధంగా పునరుద్ధరించిన తన చాంబర్‌ను, చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి చాంబర్‌ను, మంత్రులు, మండలి సభ్యుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన లాంజ్‌లను సీఎం పరిశీలించారు. తన కోసం ఏర్పాటు చేసిన చాంబర్‌లో ప్రత్యేక పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా శాసనసభ స్పీకర్, మండలి చైర్మన్, మంత్రులు, ఇతర ఆహ్వానితులతో కొద్దిసేపు సమావేశమయ్యారు. పార్లమెంటు తరహాలో అసెంబ్లీ ప్రాంగణంలోనే కాన్‌స్టిట్యూషన్ క్లబ్ నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని సీఎం అధికారులకు సూచించారు. అలాగే అసెంబ్లీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఈ నెల 16న కొత్త గవర్నర్‌తో ఆవిష్కరింపజేసుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, శాసనసభ స్పీకర్ ప్రసాద్‌కుమార్, డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, మంత్రు లు శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వర్‌రావు, జూ పల్లి కృష్ణారావు, అజారుద్దీన్, దామోదర రాజనర్సింహ, వివేక్ వెంకటస్వామి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

**పార్లమెంటు తరహాలో..**

లోక్‌సభ, రాజ్యసభ సమావేశాలు పార్లమెంటు భవనంలో జరుగుతున్నట్లుగానే.. ఇకపై తెలంగాణ అసెంబ్లీ భవనంలోనే శాసనసభ, మండలి సమావేశాలు నిర్వహించనున్నారు. శాసనసభ, మండలి హాళ్లకు మధ్య ఉన్న ప్రాంతంలో అసెంబ్లీ సెంట్రల్ హాల్‌ను కూడా ఏర్పాటు చేస్తున్నారు. ఈ తరహా ఏర్పాట్లతో సీఎం, మంత్రులు, అసెంబ్లీ సిబ్బందికి సమయం ఆదా కానుందని, సమావేశాల వ్యయం కూడా తగ్గనుందని అసెంబ్లీ వర్గాలు తెలిపాయి. కాగా.. శాసనమండలి హాల్‌ను అధునాతన సౌకర్యాలతో పునరుద్ధరించారు.

# 30 నెలల్లో 'పాలమూరు' పూర్తి

**హైదరాబాద్, మార్చి 8:** వచ్చే 30 నెలల్లో పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేస్తామని నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. వచ్చే ఏడాది మార్చి నెలాఖరుకల్లా కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా, కోయిల్ సాగర్ ప్రాజెక్టులను పూర్తి చేసి సమృద్ధిగా సాగు, తాగునీరు అందిస్తామన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా సహా దక్షిణ తెలంగాణ రైతులకు సరిపడా సాగు నీరందించడమే తమ ప్రభుత్వ సంకల్పమన్నారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టుల పురోగతిపై ఆదివారం జలసౌధలో మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, ఇతర ప్రజా ప్రతినిధులతో కలసి ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్మాణ దశలోని ప్రాజెక్టులను వేగవంతంగా పూర్తి చేయడానికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించిందని చెప్పారు. కల్వకుర్తి ప్రాజెక్టుకు రూ.909 కోట్లు, నెట్టెంపాడుకు రూ. 252 కోట్లు, భీమాకు రూ.200 కోట్లు, కోయిలసాగర్ ప్రాజెక్టుకు రూ. 185 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ, పునరావాస పనులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు వచ్చే జూన్ రెండో తేదీకల్లా రూ.5000 కోట్లు విడుదల చేయాలని నిర్ణయించినట్లు ఆయన చెప్పారు. ప్రాణహిత–చేవెళ్ల పథకంలో తుమ్మిడిహెట్టి నుంచి మేడిగడ్డకు మార్చినట్లే పాలమూరు– రంగారెడ్డి పథకంలో ఆఫ్‌టేక్ పాయింట్‌ను జూరాల నుంచి శ్రీశైలానికి మార్చడంతో లిఫ్ట్ ఖర్చులు పెరిగి రాష్ట్ర ఖజానాకు నష్టం వాటిల్లిందని ఉత్తమ్ చెప్పారు. జూరాల ప్రాజెక్టు డీసిల్టింగ్ పనులు వెంటనే ప్రారంభించాలని నీటి పారుదల శాఖ అధికారులను ఆయన ఆదేశించారు. సాగునీటి ప్రాజెక్టులపై బీఆర్‌ఎస్‌ది గోబెల్స్ ప్రచారం చేస్తోందని ఆయ అన్నారు.

# భారత్, చైనా ఒకరికొకరు ప్రత్యర్థుల్లా చూసుకోవద్దు

- రెండు దేశాలు పరస్పరం
- భాగస్వాములుగా ఉండాలని సూచన
- అంతర్గత విషయాల్లో జోక్యం చేసుకోకుండా సంబంధాలు మెరుగుపరుచుకోవాలని వ్యాఖ్య
- చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ
- మోదీ, జిన్పింగ్ల భేటీ తర్వాత సంబంధాల్లో కొత్త అధ్యాయం మొదలైందన్న వాంగ్ యీ

**బీజింగ్, మార్చి 8:** భారత్, చైనా దేశాలు ఒకరికొకరు ముప్పు అని వావించకుండా అభివృద్ధికి తోడ్పడే అవకాశంగా చూడాలని చైనా విదేశాంగ శాఖ మంత్రి వాంగ్ యీ అన్నారు. ఈ రెండు దేశాలు పరస్పరం ప్రత్యర్థుల్లా కాకుండా భాగస్వాములుగా ఉ బదాలని అన్నారు. వార్షిక మీడియా సమావేశంలో సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అంతర్గత విషయాల్లో జోక్యం చేసుకోకుండా సంబంధాలను మెరుగుపరుచుకునే అంశంలో ఇరుదేశాలు కట్టుబడి ఉండాలని అన్నారు. పొరుగు దేశాలుగా, గ్లోబల్ సౌత్ సభ్యులుగా భారత్, చైనా దీర్ఘకాలిక సంబంధాలను కలిగి ఉన్నాయని ఆయన అన్నారు. పరస్పర విశ్వాసం, సహకారం అనేవి రెండు దేశాల అభివృద్ధికి ప్రయోజనకరంగా ఉంటాయని అన్నారు. విభజనవాదం, ఘర్షణలు అభివృద్ధిని దెబ్బతీస్తాయని సూచించారు. రెండేళ్ల క్రితం కజాన్ వేదికగా భారత ప్రధాని నరేంద్ర మోదీ, చైనా అధ్యక్షుడు జిన్పింగ్ సమావేశం అనంతరం భారత్, చైనా సంబంధాల్లో కొత్త అధ్యాయం మొదలైందని అన్నారు. గత ఏడాది తియాంజిన్లో మోదీ, ఉన్పింగ్ మరోసారి భేటీ అయ్యారని, ఇది రెండు దేశాల మధ్య సంబంధాలను మరింత మెరుగుపరిచాయని అన్నారు. ద్వైపాక్షిక వాణిజ్యం రికార్డు స్థాయికి చేరుకోవడం, ప్రజల మధ్య సంబంధాలు మెరుగుపడటం వంటివి ఇరుదేశాలకూ ప్రయోజనం చేకూర్చాయని అన్నారు. ఇరు దేశాలు సత్సంబంధాలు స్నేహాన్ని కాపాడుకోవాలని సూచించారు. సరిహద్దు ప్రాంతాల్లో శాంతి, స్థిరత్వం కొనసాగాలని, అభివృద్ధిపై దృష్టి సారించాలని ఆయన అన్నారు...

# త్వరలోనే కాలేజీ విద్యార్థినులకు స్కూటర్లు



**హైదరాబాద్, మార్చి8 :**

దేశంలో ఇంకా వివక్ష ఉందని.. మహిళలు, పురుషులు, కులాలు మధ్య వివక్ష కొనసాగుతున్నదని సీఎం అన్నారు. అభివృద్ధి చెందిన అమెరికా లాంటి దేశంలో కూడా వివక్ష ఉంది.. కాని అక్కడ కష్టపడే వారికి గుర్తింపు ఉందని చెప్పారు. మన దేశంలో కూడా కష్టపడే వారికి గుర్తింపు ఇవ్వాలి..అవకాశాలు కల్పించాలని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర పరిపాలనలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. తెలంగాణలో మహిళలకు సరైన గుర్తింపునివ్వాలని కలెక్టర్లు, ఎస్పీలుగా ఎక్కడ ఏ అవకాశం వచ్చినా మహిళా అధికారులకు ప్రాధాన్యం ఇస్తున్నామని వెల్లడించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జ్యోతిరావు పూలే భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి గారు మహిళా జర్నలిస్టులను సత్కరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ, హైదరాబాద్‌ను కాపాడుకోవడానికి, అంతర్జాతీయ నగరంగా రాణించడానికి, దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వానికి అందరి సహకారం కావాలని కోరారు. ప్రస్తుతం రాష్ట్రంలో ముఖ్యమైన శాఖలకు మహిళలు బాధ్యత వహిస్తున్నారని చెప్పారు. హైదరాబాద్ లాంటి కీలక జిల్లాకు కలెక్టర్ మహిళ ఉన్నారని సీఎం తెలిపారు. ఎస్ఐబీలో మహిళా అధికారి 700 మంది మావోయిస్టులు సరెండర్ అయ్యేలా కృషి చేశారని వెల్లడించారు. అవకాశం ఇచ్చినప్పుడే మహిళల్లోని సమర్థత బయటకు వస్తుందని చెప్పారు. తమ ప్రభుత్వం మహిళలకు అవకాశాలు ఇస్తుందని, సద్వినియోగం చేసుకున్నారు ఉన్నత శిఖరాలకు చేరుతారని అన్నారు. త్వరలో కాలేజీ విద్యార్థినులకు ఈవీ స్కూటీలు అందించబోతున్నామని సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా ప్రకటించారు. మన దేశంలో మహిళలకు సరైన గుర్తింపు లేదని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. మహిళల్లోని నైపుణ్యాలను గుర్తించి ముందుకు తీసుకెళ్లే బాధ్యత సంస్థలపైన ఉందన్నారు. గతంలో రాష్ట్రపతి , ప్రధాని, లోక్‌సభ స్పీకర్, ముఖ్యమంత్రులు, పార్టీ అధ్యక్షుల ంగా దేశంలో అన్ని పదవులను కాంగ్రెస్ పార్టీ మహిళలకు ఇచ్చిందని గుర్తు చేశారు. తెలంగాణ ఏర్పడిందే ఉక్కు మహిళ సోనియా గాంధీ స్ఫూర్తితోనని చెప్పారు. రాష్ట్రంలో మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పించామని సీఎం తెలిపారు. మహిళా సంఘాలు కార్పొరేట్ కంపెనీలతో పోటీ పడేలా 1000 బస్సులకు యజమానులను చేశామని చెప్పారు. స్వయం సహాయక సంఘాల మహిళలను 1000 మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల యజమానులను చేశామని, స్వయం సహాయక సంఘాలు ఉత్పత్తి చేసే వస్తువుల విక్రయం కోసం అమెజాన్ తో ప్రభుత్వం ఒప్పందం చేయించిందని తెలిపారు. మహిళలో ఉన్న నైపుణ్యాన్ని గుర్తించి అండగా ఉండటం కోసం హైటెక్ సిటీ పక్కనే 1000 కోట్ల విలువైన మూడున్నర ఎకరాల స్థలంలో 150 స్టాల్స్ ఏర్పాటు చేశామని వెల్లడించారు. స్థానిక టాలెంట్‌ను గ్లోబల్ టాలెంట్ గా మార్చడం కోసం ప్రయత్నం చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. మహిళల ఆర్థిక శక్తి పెరగడం వల్లనే అభివృద్ధి చెందిన దేశాలుగా మారాయన్నారు. తన రాజకీయ ప్రయాణంలో అనేక మంది జర్నలిస్టులు ,మహిళా జర్నలిస్టులు తన శ్రేయోభిలాషులుగా ఉన్నారని సీఎం గుర్తు చేసుకున్నారు. మహిళల మాటలకు విశ్వసనీయత ఎక్కువగా ఉంటుందన్నారు.

2047 నాటికి ట్రిలియన్ ఎకానమీ గా తెలంగాణ ను తీర్చిదిద్దాలని భావిస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. తెలంగాణలో పెట్టుబడులు తీసుకురావడానికి అనేక అవకాశాలున్నాయన్నారు. 200 బిలియన్ డాలర్ల ఎకానమీగా ఉన్న రాష్ట్రాన్ని 8 యేళ్లలో 1 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ గా మార్చడం కోసం పనిచేస్తున్నామని వివరించారు. గ్లోబల్ సమ్మిట్ ను ఏర్పాటు చేసి అంతర్జాతీయ సంస్థలను ఆహ్వానించామని తెలిపారు. 1.30 కోటి జనాభా ఉన్న కోర్ ప్రాంతాన్ని సర్వీస్ సెక్టర్ గా మారుస్తామని ప్రకటించారు.

**దేశంలోనే హైదరాబాద్ బెస్ట్ సిటీ**

'పొలిటికల్ క్యాపిటల్ ఢిల్లీ వాయు కాలుష్యం వల్ల ఇబ్బందిపడుతోంది.. ముంబయి కూడా అనేక సమస్యలతో ఇబ్బంది పడుతోంది.. చైన్నైలో వరదల సమస్య ఉంది.. దేశంలోనే బెస్ట్ సిటీ హైదరాబాద్' అని రేవంత్ రెడ్డి చెప్పారు. చంద్రబాబు, వైఎస్ రాజశేఖర్ రెడ్డి హైదరాబాద్‌ను తీర్చిదిద్దాని చెప్పారు. సౌత్ కొరియా, న్యూయార్క్ ,టోక్యో తో హైదరాబాద్ పోటీ పడేలా ప్రయత్నం చేస్తున్నామని సీఎం వెల్లడించారు. రెడ్, ఆరెంజ్ క్యాటగిరి పరిశ్రమలను అవుటర్ రింగ్ రోడ్డు బయటకు పంపిస్తామని సీఎం చెప్పారు. హైదరాబాద్ లో 2500 ఆర్టీసీ డీజిల్ బస్సులు నిత్యం కాలుష్యం వెదజిల్లుతున్నాయి.. డిసెంబర్ లోపల వాటిని జిల్లాలకు తరలించి ఈవీ బస్సులను తేబోతున్నామని తెలిపారు. ఈవీ వెహికిల్ కు జీరో ట్యాక్స్ అమలు చేస్తున్నామన్నారు. 'అంతర్జాతీయ స్థాయికి నగరాన్ని తీర్చిదిద్దాల్సిన అవసరం ఉంది. హైదరాబాద్ ఇప్పుడు ఆరెంజ్ కేటగిరిలో ఉంది.. ఇలాగే వదిలేస్తే రెడ్ జోన్ లోకి వెళ్తుంది' అని హెచ్చరించారు. 'గాంధీ సరోవర్ ప్రాజెక్టు వద్ద ఒక ఆపార్ట్‌మెంట్‌పై ఈ మధ్య చర్చ జరుగుతోంది. 7 ఎకరాల ప్రాంతంలో ఉన్న అపార్ట్‌మెంట్‌కు అంతే స్థలమిచ్చి, కొత్తగా నిర్మాణానికి అయ్యే ఖర్చును బ్యాంకులో డిపాజిట్ చేస్తామని చెప్పాం. లేదా నష్టపరిహారం తీసుకుని వేరే ప్రాంతంలో కట్టుకుంటామన్నా ఇబ్బంది లేదని ప్రభుత్వం పలు ప్రత్యామ్నాయాలను సూచించింది. మూసీ రివర్ ఫ్రంట్ ఫేజ్ – 1లో గాంధీ సరోవర్ ప్రాజెక్టు కోసం 5 వేల కోట్లు, 10 వేల కోట్లు వెచ్చిస్తున్నారంటూ చిలువలు పలువలు చేసి ప్రచారం చేస్తున్నారు. గాంధీ విగ్రహం కోసం దాదాపు 70 కోట్లు, విజ్ఞాన కేంద్రం, ఆ ప్రాంత అభివృద్ధి మొత్తంగా 200 కోట్లు మాత్రమే ఖర్చవుతుంది. ఈ వాస్తవాలను ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉంది. ఈ ప్రాజెక్టు సమగ్ర ప్రణాళికపై ఈ నెల 13న పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వబోతున్నాం' అనిసీఎం తెలిపారు.

**జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు**

జర్నలిస్టుల ముసుగులో కొందరు చేసే పనులను అరికట్టాల్సిన అవసరం ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఫీల్డ్ జర్నలిస్టులకు, డెస్క్ జర్నలిస్టులకు తేడా లేదని చెప్పారు. 'జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలపైన త్వరలోనే మంచి వార్త చెపుతా.. చట్టం వల్ల ఇబ్బంది లేకుండా ఇళ్ల స్థలాలపైన నిర్ణయం తీసుకుంటాం.. ఫ్యూచర్ సిటీలో జర్నలిస్టులకు మంచి కాలనీని డిజైన్ చేద్దాం' అని ప్రకటించారు. ప్రపంచంలో నెలకొన్న యుద్ధ పరిస్థితులను ప్రస్తావించిన సీఎం.. దేశ స్వాతంత్ర్య పోరాటంలో యంగ్ ఇండియా అనే పత్రికను మహాత్మాగాంధీ పత్రికను నడిపించారని, నెహ్రూ దేశ స్వాతంత్ర్య పోరాటంతో పాటు విధానాల కోసం నేషనల్ హెరాల్డ్ పత్రికను నడిపించారని, సురవరం ప్రతాప్ రెడ్డి గోల్కొండ పత్రికను నడిపించారని చెప్పారు. గొప్ప పోరాటలను పత్రికల ద్వారా నడిపించడం ద్వారా శాంతి యుతంగా యుద్ధాన్ని గెలవవచ్చునని నిరూపించారని అన్నారు. ఆయుధాలతో కూడిన యుద్ధం విషాదంతో ముగుస్తుందని చెప్పారు. సిద్ధాంతపరమైన యుద్ధం చేస్తే దేశానికి స్వాతంత్ర్యాన్ని తెచ్చుకోవచ్చునని మహాత్మాగాంధీ నిరూపించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, మహమ్మద్ అజహరుద్దీన్, మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ఐ అండ్ పీఆర్ కమిషనర్ సీహెచ్ ప్రియాంకతో పాటు మహిళా జర్నలిస్టులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# తెలంగాణలో 40డిగ్రీలకు చేరిన ఉష్ణోగ్రతలు

హైదరాబాద్ : తెలంగాణలో ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నాయి. మార్చి ప్రారంభంలోనే ఎండలు మండిపోతున్నాయి. సూర్యప్రతాపం ధాటికి రాష్ట్రంలో పలు చోట్ల గరిష్ఠ ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకు పైగా నమోదయ్యాయి. భానుడి భగభగలకు జనం అల్లాడిపోతున్నారు. పగటి, రాత్రి ఉష్ణోగ్రతలు పెరగడంతోపాటు ఉక్కపోత కూడా మొదలైంది. ఇప్పటికే ఎండల మంట తీవ్రంగా ఉండగా రాబోయే మూడు రోజుల్లో రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో తీవ్రత మరింత పెరగనుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఎండల తీవ్రత నేపథ్యంలో వాతావరణ శాఖ అధికారులు... చిన్న పిల్లలు, వృద్ధులు అప్రమత్తంగా ఉండాలంటూ హెచ్చరిస్తున్నారు. ఈ ఏడాది అధిక వర్షపాతం, ఎక్కువ చలి తీవ్రత వల్లే ఎండలు అధికంగా ఉంటాయని వాతావరణ శాఖ వెల్లడించింది. ఖమ్మం, భద్రాద్రి–కొత్తగూడెం, మంచిర్యాల, ఆదిలాబాద్, జగిత్యాల జిల్లాలకువాతావరణ కేంద్రం రెడ్‌అలర్ట్ జారీ చేసింది. ఈ జిల్లాల్లో ఉష్ణోగ్రత 39 నుంచి 41 డిగ్రీలకు చేరిందని, రాబోయే నాలుగు రోజులు ఇవే గరిష్ఠ ఉష్ణోగ్రతలు కొనసాగుతాయని పేర్కొంది. తీవ్రమైన ఎండలతో పాటు వడగాల్పులు వీచే అవకాశమున్నదని హెచ్చరించింది. ఆదిలాబాద్ అర్బన్, ధర్మపురి, ఖమ్మం అర్బన్ ప్రాంతాల్లో 38.9 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. మరో 14 జిల్లాల్లో 38.5 డిగ్రీలపైనే రికార్డు అయ్యింది.



# 'ఫ్యూచర్ రెడీ' పోలీసింగ్

**హైదరాబాద్, మార్చి 8:** రాబోయే రోజుల్లో పోలీసింగ్ లో ఎదురయ్యే సవా ఎదుర్కొనేందుకు 'ట్రిపుల్ టీ టెక్నాలజీ, ట్రస్ట్, టాలెంట్) వ్యూహంతో ముందున్నామని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ఆదివారం ఆర్బీఐఆర్‌ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీలో జై ఉన్నతాధికారులకు తెలంగాణ పోలీస్ ఆఫీసర్స్ రిట్రీట్, 2026 నిర్వహించిన ప్రత్యేక కార్యశాలలో మంత్రి మాట్లాడారు. ఒకప్పుడు పోలీసింగ్. కేవలం శాంతి భద్రతల పరిరక్షణ మాత్రమే ఇప్పుడు డేటా సెక్యూరిటీ, డి కుష్ గా రూపాంతరం చెందిందన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా కూడా భౌతిక సరిహద్దులను దాటి డిజిటల్ రూపంలోకి విస్తరించిందనా డీప్ ఫేక్ వీడియోలు, వాయిస్ క్లోనింగ్, ఆటోమేటెడ్ ఫిషింగ్ స్కామ్లు పోలీసు పెను సవాల్ గా మారాయన్నారు. ప్రస్తుతం నేరగాళ్లకు ఆయుధాలతో పని స్మార్ట్ ఫోన్, డేటా, డిజిటల్ ఐడెంటిటీస్ తో నేరాలకు పాల్పడుతున్నారనా ఒక్క 21024లో దేశవ్యాప్తంగా సైబర్ నేరగాళ్లు రూ.22,846 కోట్లు కొల్లగొట్టా అంతకు ముందు ఏడాదితో పోలిస్తే ఇది 206 శాతం ఎక్కువున్నారు. బాధితుల్లో నిరక్షరాస్యుల కంటే అక్షరాస్యులే అధికంగా ఉంటున్నారిని అందో వ్యక్తం చేశారు. ఇలాంటి తరుణంలో ప్రొఫెషనలిజం ఆపరేషనల్ రజ్ లీడర్స్, ఇన్నోవేషన్, కొలాబరేషన్ ఎథెన్స్ తో కూడిన ఫ్యూచర్ రెడీ పోలీ అవశ్యకమన్నారు. ఇప్పటికే టెక్నాలజీ ఎనేబుల్డ్ పోలీసింగ్ లో తెలంగాణ ము వెదుసలో ఉందన్నారు. రాబోయే రోజుల్లో డేటా అనలిటిక్స్, ఏఐ లాంటి క ఎడ్జ్ టెక్నాలజీ సాయంతో నేరాలు జరగకముందే అడ్డుకునే ప్రెడిక్టివ్ పోలీసిం పెద్దపీట వేస్తానన్నారు. తెలంగాణ రైజింగ్ 2047 లక్ష్య సాధనలో పోలీ పాత్ర కీలకమన్నారు. ప్రజల నమ్మకాన్ని చూరగొన్నప్పుడే అసలైన పోలీ, సాధ్యమవుతుందన్నారు. నక్సలిజంపై పోరాటంలో అసువులు బాసిన పోలీస్ అ రబీరులను ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు స్మరించుకున్నారు. వారి తా వృథా కాలేదన్నారు. కార్యక్రమంలో డీజీపీ శివధర్ రెడ్డి, తెలంగాణ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయల్, పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిరాష రిటైర్ బీజీపీలు హెచ్ జే దొర, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బెంగాల్ యువతకు దీదీ బంపర్ ఆఫర్

- **10వ తరగతి పాస్ అయితే చాలు.. నెలకు రూ.1,500 భృతి!**
- **పశ్చిమ బెంగాల్‌లో 'యువశక్తి' పథకాన్ని ప్రకటించిన మమతా బెనర్జీ**

**పశ్చిమ బెంగాల్ :** పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గరపడుతున్న వేళ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఓ కీలకమైన ఎన్నికల హామీని ప్రకటించారు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువతను ఆకట్టుకునే లక్ష్యంతో 'యువశక్తి' అనే కొత్త పథకాన్ని ఆమె తెరపైకి తెచ్చారు. ఈ పథకం కింద అర్హులైన యువతీ యువకులకు నెలకు రూ.1,500 చొప్పున నిరుద్యోగ భృతి అందిస్తామని తెలిపారు. 2026 ఎన్నికల్లో గెలిచి, వరుసగా మూడోసారి (హ్యాట్రిక్) అధికారాన్ని నిలబెట్టుకోవాలని మమతా బెనర్జీ పట్టుదలతో ఉన్నారు. ఇందులో భాగంగానే పదో తరగతి ఉత్తీర్ణులై, ప్రస్తుతం ఎలాంటి ఉపాధి లేకుండా ఉన్న యువతకు ఈ ఆర్థిక సాయం అందించాలని నిర్ణయించారు. లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా ఈ మొత్తాన్ని జమ చేయనున్నారు. ఈ నిర్ణయం రాష్ట్రంలోని లక్షలాది మంది నిరుద్యోగ యువతకు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని వారికి ప్రయోజనం చేకూర్చనుందని తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) ప్రభుత్వం భావిస్తోంది. ఇప్పటికే పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న టీఎంసీ, ఇప్పుడు నేరుగా నగదు బదిలీ పథకాన్ని ప్రకటించడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ పథకం అమలుకు బడ్జెట్‌లో ప్రత్యేక నిధులు కేటాయించనున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. అయితే, మమత ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రతిపక్ష బీజేపీ తీవ్రంగా విమర్శిస్తోంది. కేవలం ఓట్ల కోసమే టీఎంసీ ఇలాంటి తాయిలాలు ప్రకటిస్తోందని, ఇది రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై మరింత భారం మోపుతుందని ఆరోపించింది.

## భర్తకు బీమా చేయించి హత్య

**ఖమ్మం:** మద్యానికి బానిసైన భర్త పేరిట బీమా చేయించిన ఓ మహిళ, ఏడాదైనా అతడు చనిపోకపోవటంతో బంధువు సాయంతో హత్య చేసింది. ఈ ఘటన ఖమ్మం జిల్లాలో వెలుగు చూసింది. ఖమ్మం రూరల్ సీఐ ముష్కరాజు ఆదివారం ఈ కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఈ నెల 2న గ్రామీణ మండలం ఎంవీపాలెం సమీపం లోని ఖమ్మం–కురవి ప్రధాన రహదారి పక్కన ఓ గుర్తు తెలియని మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. చనిపోయిన వ్యక్తిని ఖమ్మం నగరం గాంధీనగర్‌కు చెందిన చాగంటి రవి (42)గా నిర్ధరిం చారు. అతడి మృతిపై అనుమానం వ్యక్తం చేసిన బంధువులు, రవి భార్య చాగంటి ప్రశాంతితోపాటు దేశపోయిన శ్రీనివాస్ (ఏ1)పై అనుమానం ఉన్నట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు విచారణలో పోలీ సులను విస్తుగొలిపే విషయాలు బయటపడ్డాయి. భార్య ప్రశాంతి(ఏ5)నే ఈ హత్య చేయించినట్టు తేలింది. చాగంటి రవి, ప్రశాంతికి 20 ఏళ్ల క్రితం వివా హమైంది. వీరికి ఇద్దరు పిల్లలు. రవి ఆటో డ్రైవర్‌గా పని చేస్తుండేవాడు. మద్యానికి బానిసైన అతను తరచూ భార్యతో గొడవపడేవాడు. దీనికి తోడు అనారోగ్యానికి గురయ్యాడు. ఈ పరిస్థితుల్లో భర్త చనిపోతాడని భావించిన ప్రశాంతి అతడి పేరిట ఇన్సూరెన్స్ చేయించింది. రవికి వరుసకు బావమరిది అయ్యే దేశపోయిన శ్రీనివాస్(ఏ1) సాయం తీసుకుంది. అతన్ని హత్య చేసి రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించాలని ప్రశాంతి, శ్రీనివాస్ నిర్ణయించుకున్నారు. ఈ నెల 2న తన ఆటోలో రవిని తీసుకెళ్లాడు. మార్గంమధ్యలో అతనికి మద్యం తాగించి ఖమ్మం గ్రామీణ మండలం ఎంవీపాలెం శివారు ప్రాంతంలో వదిలేసి వెళ్లిపోయాడు.

# మగువలకు 'మాధురి'మ.. మమతల అభయగరిమ

## పాలేరు నుంచి మధిర వరకు మంత్రి పొంగులేటి సతీమణి ఆత్మీయ పర్యటన



**ఖమ్మం, రాజముద్ర న్యూస్**

ప్రతి ఆడబిడ్డ ఆత్మగౌరవంతో ఎదిగినప్పుడే నవ సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సతీమణి శ్రీమతి పొంగులేటి మాధురి రెడ్డి అన్నారు. ఆదివారం ఆమె పాలేరు, ఖమ్మం, మధిర నియోజకవర్గాల్లో సుడిగాలి పర్యటన చేశారు.

**ఆత్మీయ పలకరింపు**

నేలకొండపల్లి మండలం పైనంపల్లిలో ఐకేపీ మహిళలు, ఆశా వర్కర్లతో కలిసి కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళలు అన్ని రంగాల్లో నాయకత్వ బాధ్యతలు చేపట్టాలని, ప్రభుత్వం అందిస్తున్న తోడ్పాటుతో ఆర్థికంగా నిలదొక్కుకోవాలని కోరారు. అనంతరం ఖమ్మం టీఎన్జీఓస్ భవన్‌లో మహిళా ఉద్యోగుల సేవలను కొనియాడారు.

**శుభకార్యాల్లో ఆశీస్సులు**

పర్యటనలో భాగంగా ఆమె పలు వివాహ వేడుకలకు హాజరై వధూవరులను దీవించారు. పైనంపల్లిలో మారగాని ఉపేందర్ గౌడ్ కుమారుడి వివాహం, ఏదులాపురంలో ఓరుగంటి పిచ్చిరెడ్డి కుమారుడి వివాహం, యర్ర ఉపేందర్ రెడ్డి కుమారుడి రిసెప్షన్, ఖమ్మంలో బండి శ్రీనివాసరావు కుమారుడి వివాహ వేడుకలకు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. పట్టు వస్త్రాలను కానుకగా సమర్పించారు. మోహన్ రెడ్డి గృహ ప్రవేశ వేడుకకు హాజరయ్యారు. అలాగే ఎర్రుపాలెం మండలం వెంకటాపురంలో బొగ్గుల నరేంద్ర రెడ్డి కుమారుడి అన్నప్రాసన కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని దీవించారు.

**బాధిత కుటుంబాలకు భరోసా**

బోనకల్ మండలం ముష్టికుంట్ల గ్రామంలో గడ్డం శివనాగిరెడ్డి కుటుంబ సభ్యులను మాధురి రెడ్డి పరామర్శించి ధైర్యం చెప్పారు. "ఏ కష్టం వచ్చినా మేమున్నామనే నమ్మకంతో ఉండండి.. మంత్రి పొంగులేటి మీకు ఎల్లవేళలా అండగా ఉంటారు" అని భరోసా ఇచ్చారు. పర్యటన పొడవునా మంత్రి సతీమణిని మహిళలు ఆత్మీయంగా ఆహ్వానించి అభినందనలు తెలిపారు.

## పేదింటి అడబిడ్డలకు సహకారం అందిస్తాం

- వడ్డే సుజాత కూతురు పెళ్లికి రూ.25వేలు అందించిన కౌన్సిలర్ శైలజ ఆగిరెడ్డి



**చేవెళ్ల, రాజముద్ర న్యూస్:**

పేదింటి అడబిడ్డల పెళ్లిలకు తమవంతు సహకారం ఉంటుందని చేవెళ్ల మున్సిపల్ 15వ వార్డు కౌన్సిలర్ బండారి శైలజా ఆగిరెడ్డి అన్నారు. చేవెళ్ల మున్సిపల్ 15వ వార్డు ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు వడ్డే సుజాత కూతురు వివాహానికి రూ. 25వేలు చేవెళ్ల మున్సిపల్ చైర్ పర్సన్ దేవర సమతావెంకట్ రెడ్డితో కలిసి మహిళా దినోత్సవం సందర్భంగా 15వ కౌన్సిలర్ బండారి శైలజాఆగి రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె ఎన్నికల్లో ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటామని, పేదింటి అడబిడ్డల పెళ్ళిలకు తమ సహకారం ఉంటుందన్నారు. వార్డు ప్రజలకు ఏ అవసరాలు వచ్చిన తీర్చేందుకు సిద్దంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మంగలి కళ్యాణి యాదగిరి, మద్దెల శ్రీనివాస్, అత్తెల్లి మనీషా అనంత్ రెడ్డి, సోలిపురం సుచిత బల్వంత్ రెడ్డి, బక్కరెడ్డి మాధవి యాదిరెడ్డి, కుర్వ మంగమ్మ మల్లేష్, దప్పు సువర్ణచందు, మాజీ ఉప సర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, అత్తెల్లి నరేందర్ రెడ్డి, గుత్తి శేఖర్ ఉన్నారు.

## హెచ్ పి వి వ్యాక్సిన్ వేయించుకోవాలి

- వికారాబాద్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి స్వర్ణకుమారి



**వికారాబాద్, రాజముద్ర న్యూస్ :** ఆదివారం వికారాబాద్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి నందు హ్యూమన్ పాపిల్లోమా వైరస్ వ్యాక్సినేషన్ ప్రోగ్రాంను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ స్వర్ణకుమారి ప్రారంభించారు. ఈ వ్యాక్సినేషన్ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా ఆదివారం ప్రారంభించడం జరిగినది. హెచ్ పి వి వ్యాక్సినేషన్ 14 సంవత్సరాల వయసు దాటి 15 సంవత్సరాల లోపు ఉన్న బాలికలకు వ్యాక్సినేషన్ చేయడం జరుగుతుంది. జిల్లా పరిధిలో వున్న అర్హతగల 10610 మంది బాలికలకు వ్యాక్సినేషన్ చేయడానికి ఏర్పాట్లు చేయడమైనదని పేర్కొన్నారు. ఈ వ్యాక్సినేషన్ కార్యక్రమం 30 రోజులపాటు జిల్లాలోని ఆరు ప్రభుత్వ ఆసుపత్రులు వికారాబాద్, తాండూరు, కొడంగల్, పరిగి, మర్పల్లి, బషీరాబాద్ లోని సామాజిక ఆరోగ్య కేంద్రాలలో ఈ వ్యాక్సినేషన్ కార్యక్రమం చేయడం జరుగుతుంది. బాలికలకు ఈ వ్యాక్సినేషన్ చేయించడం వల్ల గర్భాశయ క్యాన్సర్ రాకుండా నివారించవచ్చు అన్నారు. జిల్లా వ్యాప్తంగా 52 మంది బాలికలకు హెచ్ పి వి వ్యాక్సినేషన్ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లా పరిధిలోని 14 ,15 సంవత్సరాల మధ్య వయస్సు గల బాలికలకు ఈ వ్యాక్సినేషన్ చేయించి సర్వైకల్ క్యాన్సర్ రాకుండా జాగ్రత్త వహించాలని, తల్లిదండ్రులు బాధ్యతగా అర్హత గల వారి పిల్లలకు తప్పక వ్యాక్సినేషన్ చేయించే విధంగా బాధ్యత వహించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కోరారు. ఈ కార్యక్రమంలో డి ఐ ఓ డాక్టర్ వరలక్ష్మి, డాక్టర్ సౌమ్య , ఫార్మసిస్ట్ విజయ, రామయ్యగూడా వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## కేంద్ర పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను తక్షణమే ఉపసంహారించాలి

- సిపిఎం వికారాబాద్ జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్ డిమాండ్



**వికారాబాద్, రాజముద్ర న్యూస్ :** గ్యాస్ సిలిండర్ ధరలను పెంచుతూ 60 వేల కోట్ల రూపాయల భారాన్ని ప్రజలపై వేయడాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని సిపిఎం వికారాబాద్ జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్, ఐద్వా జిల్లా కార్యదర్శి అనసూయ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అగ్బర్ లు డిమాండ్ చేశారు. ఇరాన్ పై ఇజ్రాయిల్ అమెరికా చేస్తున్న యుద్ధం పేరుతో చమురు నిల్వల కొరత ఉండనున్నదనే సాకుతో గ్యాస్ ధరలు పెంచడం వల్ల ఇతర నిత్యవసర వస్తువుల ధరలు పెరగనున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పెంచినగ్యాస్ సిలిండర్ ధరలను తక్షణమేరద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు ఆదివారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశ్వ గురువును అని తనకు తాను చెప్పుకునే నరేంద్ర మోడీ యుద్ధాన్ని ఎందుకు ఆపలేకపోయారని అన్నారు. . ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఆనసూయ, వెంకటమ్మ, సుక్కమ్మ, లక్ష్మీ, స్వరూప, స్పందన, అనసూయ, సునంద, సావిత్ర, అనన్య, అనంత, బి యాదమ్మ, ఉగ్గు శాంతమ్మ, పద్మమ్మ, శేఖర్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ మహిళా దినోత్సవం



**రామారెడ్డి రాజ ముద్ర న్యూస్ :**

రామారెడ్డి మండలంలో పోసాని పేట్, గోకుల్ తండా, ఇంకా పలు గ్రామాలలో జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని అంగన్వాడి టీచర్లకు, ఐకెపి అధ్యక్షురాలకు, ఆశ వర్కర్లకు, స్కూల్ వంట చేసే వాళ్లకు, గ్రామ సర్పంచ్లు, ఉప సర్పంచ్లు, వార్డ్ మెంబర్లు, గ్రామ సెక్రెటరీ, గ్రామ పెద్దలు అందరూ కలిసి మహిళలకు శాలువాతో సన్మానం చేశారు, అన్ని రంగాలలో స్త్రీలకు సమాన అవకాశాలు కల్పించాలని అన్నారు.

## హస్నాబాద్ లో ఘనంగా మహిళ దినోత్సవం



**ఖమ్మం, రాజముద్ర న్యూస్ :**

మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో పాటు సమానంగా రాణించి తమ ప్రతిభను చాటుకోవాలని తిరుమలాయపాలెం మండలంలోని హస్నాబాద్ గ్రామ ఉప సర్పంచ్ మాగి బాలకృష్ణ అన్నారు.అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులను,వివిధ హోదాల్లో పని చేస్తున్న గ్రామ స్థాయి మహిళ ఉద్యోగులను గ్రామ పెద్దలతో కలిసి ఆయన ఆదివారం శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ సమాజంలో అర్థభాగమైన మహిళలు నేడు బహుముఖ పాత్రలను పోషిస్తున్నారని తెలిపారు.గృహిణిగా, వ్యాపారవేత్తగా, నటిగా,ప్రజాప్రతినిదిగా,ఉద్యోగిగా,పాత్రికేయులుగా ఆయా రంగాల్లో తమ ప్రతిభను చాటుతూ ముందుకెళ్తున్నారని చెప్పారు.తొలుత మహిళ సర్పంచ్ కొవ్వూరి పద్మ సత్తిరెడ్డి,వార్డు సభ్యులు మాగి అనూష, మేకపోతుల సరిత,పంచాయితీ కార్యదర్శి నర్మద,మాజీ సర్పంచ్ శ్రీపతి ప్రవళిక,అంగన్వాడి టీచర్లు సునీత,ఉపేంద్ర,గ్రామ దీపికలు మామిడాల నర్మద,అన్నపురెడ్డి రాజేశ్వరి,వివో అధ్యక్షురాలు మామిడాల విజయ దుర్గ,ఆశ కార్యకర్తలు పల్లి రాధిక,బొబ్బిలి భవాని, అంగన్వాడి ఆయాలు కొత్తపల్లి నాగలక్ష్మి,పల్లి శైలజ,బ్యాంక్ మిత్ర సన్నాయిల నిర్మలకు పుష్పగుచ్ఛం అందజేసి మహిళ దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బండారు పాపిరెడ్డి,బండారు సత్తిరెడ్డి,కొవ్వూరి సత్తిరెడ్డి,రామసాని ఎల్లయ్య, వార్డు సభ్యులు పల్లి గోపి,అన్నబత్తుల సత్తిబాబు,పల్లి రమేష్, పసలాది నవీన్,పసలాది మధు,మాగి శంకర్,తదితరులు పాల్గొన్నారు



## వధూవరులను ఆశీర్వదించిన పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాల

**ఖమ్మం, రాజముద్ర న్యూస్ :**

తిరుమలాయపాలెం మండలం మహ్మదాపురం గ్రామానికి చెందిన గార్ల కృష్ణమూర్తి – సువర్ణ దంపతుల కుమారుడు శ్రీనివాస్ వివాహం శ్రీ కళ్యాణి తో మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం బిరిశెట్టిగూడెం గ్రామం లోని లక్ష్మి గార్డెన్ లో ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుక కు పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తిరుమలాయపాలెం మండలం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్యాషబోయిన వీరన్న , ఖమ్మం రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణు, నేలకొండపల్లి మండల పార్టీ అధ్యక్షులు ఉన్నం బ్రహ్మయ్య , చంద్రు తండా మాజీ సర్పంచ్ బోడ మంచా నాయక్, గోల్ తండా ఉపసర్పంచ్ మండలం మైనార్టీ అధ్యక్షులు షేక్ చందు , మండల నాయకులు కీసర సంకీర్తన రెడ్డి , మహ్మదాపురం సర్పంచ్ బోడ మంజుల రవి , రేణుక గారు, బాలు గారు, నరేష్ గారు,వెంకట్ గారు, వెంకన్న , ఎల్లయ్య శంకరబోయిన తదితరులు పాల్గొన్నారు

## బట్టు తండాలో బోరు బావి ప్రారంభం



**రామారెడ్డి రాజముద్ర న్యూస్ :**

రామారెడ్డి మండలం బట్టు తండ గ్రామంలో ఒకటో వార్డు నుండి ఆరో వార్డు వరకు త్రాగునీటి సమస్య ఉన్నందున సమస్యను తీర్చేందుకు బోర్ బావి వేయించారు, ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బట్టు బికినీ, ఉప సర్పంచ్ కిషోర్, వార్డు మెంబర్లు సంతోష్, కిషన్, శంకర్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన వంట గ్యాస్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలి

- సిపిఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్



**మొయినాబాద్, రాజముద్ర న్యూస్:**

కేంద్ర ప్రభుత్వం పెంచిన వంటగ్యాస్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి పల్లి దేవేందర్ డిమాండ్ చేశారు. ఆదివారం సిపిఎం పార్టీ, సిఐటియు ఆధ్వర్యంలో మొయినాబాద్ మున్సిపల్ కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం పెంచిన వంటగ్యాస్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ధర్నా నిర్వహించడం జరిగింది. ఒకవైపు నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశానందుతున్నాయని, పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలతో పేద మధ్య తరగతి వాళ్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సంపాదించిన నెల జీతం మొత్తం కుటుంబ పోషణకే ఖర్చవుతుందని పిల్లల భవిష్యత్తు కోసం డబ్బులు పొదుపు చేయలేకపోతున్నారని ఆవేదన చెందుతున్న తరుణంలో కేంద్ర ప్రభుత్వం మరోసారి గ్యాస్ ధరలు పెంచి పేద, మధ్యతరగతి వాళ్ళ నడ్డి విరుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. బడా కార్పొరేట్ల పై పన్ను వేయకుండా, అంబానీ, అధానీలకు దేశ సంపదను దోచిపెడుతూ పేదల నడ్డి విరుస్తున్నారని మండిపడ్డారు. వెంటనే వంట గ్యాస్ ధరలు తగ్గించాలని, లేని పక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళనలు, పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మొయినాబాద్ మండల నాయకులు ముంజగల ప్రభుదాస్, కర్ర వెంకటయ్య, తాళ్లపల్లి శ్రీనివాస్, ట్రాన్స్పోర్ట్ యూనియన్ సిఐటియు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శేఖర్, ఉపాధ్యక్షులు సుధాకర్ గౌడ్, సిఐటియు మొయినాబాద్ మండల నాయకులు సురేష్, అంజయ్య, చెన్నయ్య, ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్షులు ఎర్రవల్లి శ్రీనివాస్, ఎస్ఎఫ్ఐ మొయినాబాద్ మండల కార్యదర్శి చరణ్ గౌడ్, వినోద్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## అపరమేధావి డా. గుగ్గిళ్ళ దివ్యమూర్తికి హైదరాబాదులో జ్ఞానగని పురస్కారం




**ఖమ్మం, రాజముద్ర న్యూస్:**

నేలకొండపల్లి మండలం కొత్తకొత్తూరు గ్రామానికి చెందిన అపరమేధావి డాక్టర్ గుగ్గిళ్ళ దివ్యమూర్తికి ఆదివారం రోజున జ్ఞానగని పురస్కారం లభించింది. హైదరాబాదులోని చిక్కడపల్లి లోగల త్యాగరాయగాన సభలో కళా వెంకట దీక్షితులు వేదికలో నవభారత్ కళాక్షేత్రం వారు ఈ అవార్డును ఇవ్వడం ఇచ్చారు. ప్రముఖ పారిశ్రామికవేత్త చిల్లా రాజశేఖరరెడ్డి చేతుల మీదుగా ఈ యొక్క అవార్డును గుగ్గిళ్ళ దివ్యమూర్తి అందుకున్నారు . దివ్యమూర్తి యొక్క జ్ఞానాన్ని చూసి జ్ఞానగని పురస్కారం అందజేస్తున్నట్లు సంస్థ సభ్యులు తెలియజేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఈ యొక్క పురస్కారాన్ని సంస్థ సభ్యులు గుగ్గిళ్ళ దివ్యమూర్తికి అందజేశారు. తదనంతరం డాక్టర్ గుగ్గిళ్ళ దివ్యమూర్తిని ప్రముఖులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ జ్ఞానగని అవార్డు రావడం మరియు సన్మానం జరగడం తనకు సంతోషంగా ఉందని గుగ్గిళ్ళ దివ్యమూర్తి తెలియజేశారు. ఇప్పటివరకు తనకు 68 అవార్డులు వచ్చాయని 123 వేదికల మీద సన్మానాలు జరిగాయని గుగ్గిళ్ళ దివ్యమూర్తి తెలియజేశారు .ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు డాక్టర్ రంజిత్ కుమార్, పెరిక రాజు, దొడ్డా వెంకటలక్ష్మి, పావని, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలి : పాగర్తి సుధాకర్



**ఖమ్మం, రాజముద్ర న్యూస్:**

భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా నేలకొండపల్లి మండల అధ్యక్షురాలు కందరబోయిన వెంకటరమణ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బిజెపి మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ పాల్గొన్నారు ఈ సందర్భంగా పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ మహిళకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు మహిళలు రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలనీ, కేంద్ర ప్రభుత్వం మహిళకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని అన్నారు,నిరుపేద మహిళకు ఉజ్వల పథకం ద్వారా ఎలాంటి ఖర్చు లేకుండా ఉచిత గ్యాస్ ఇవ్వడం జరుగుతుందని పేద మహిళలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు, రానున్న ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం మహిళకు అత్యధిక శాతం ఇవ్వాలని అన్నారు, ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శులు మల్లెబోయిన గోవిందరావు, బాజా రామకృష్ణ, సయ్యద్ మోహినుద్దీన్, కందరబోయిన గోపి, మహిళలు దుస్సా శైలజ, రమాదేవి, మహిళలు పాల్గొన్నారు

## ప్రశాంత్ నగర్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



శేరిలింగంపల్లి, రాజముద్ర న్యూస్:

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మియాపూర్ డివిజన్ పరిధి లోని ప్రశాంత్ నగర్ లలో ఘనంగా వేడుకలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాన్ని మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ప్రసాద్స్ ఫౌండేషన్ స్థాపకుడు చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మియాపూర్ మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, దోనేపూడి రమాదేవి, ప్రసాద్స్ ఫౌండేషన్ డైరెక్టర్ అండ్ ప్రోగ్రామ్ చీఫ్ కోఆర్డినేటర్ లీలా ప్రసాద్ హాజరయ్యారు, ఈ సందర్భంగా మన మియాపూర్ డివిజన్ లో ప్రతీ రోజు ప్రతి సందు, ప్రతి రోడ్ ఉదయం నుంచి సాయంకాలం వరకు, ఎండ ఆనక, వాన ఆనక మన ప్రాంతాన్ని శుభ్ర పరుస్తున్న జి హెచ్ ఎమ్ సి పారిశుధ్య మహిళా కార్మికులు అందరిని, సుమారు 40 మందికి బహుమతులు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప్పలపాటి శ్రీకాంత్ మాట్లాడుతూ.. సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా దోనేపూడి రమాదేవి మాట్లాడుతూ పారిశుధ్య మహిళా కార్మికులు ఎండ అనక వాన అనక మనకోసం మన పరిసరాల పరిశుభ్రత కోసం వాళ్ళు పడే శ్రమను గుర్తించడం వారిని గౌరవించడం మా ప్రసాద్స్ ఫౌండేషన్ పూర్వ జన్మ సుకృతం అన్నారు, ఈ సందర్భం గా ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మెన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ మాట్లాడుతూ పారిశుధ్య మహిళా సిబ్బంది సమాజానికి సేవలందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని అభినందిస్తూ, వారు పడే శ్రమ మనకి స్ఫూర్తిదాయకంగా నిలుస్తుంది అని ఆకాంక్షించారు. మహిళల అభ్యున్నతికి తాను ఎల్లప్పుడూ అండగా నిలుస్తానని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ కాలనీ ప్రతినిధులు ప్రసాద్స్ ఫౌండేషన్ సభ్యులు అలాగే దోనేపూడి మంజుల, వల్లభనేని రాజ రాజేశ్వరి, టీమ్ సభ్యులు ఏమ్ ఆర్ కె చౌదరి, ప్రసాద్స్ ఫౌండేషన్ టీమ్ సభ్యులు భాష, రవి, సురేందర్, రాంబాబు, మూర్తి, శేఖర్ నాయుడు, వెంకట్రావు, ఎం ఆర్ కె చౌదరి, దోప్పలపూడి వినోద్ చౌదరి, శ్రీను, శ్రీకాంత్, పెద్దబాబు, సుదులగుంట్ల ప్రసాద్, రాజేష్, తులసి, పవన్, బాలు, చిన్న, బొజ్జ రవికుమార్, సతీష్, సింహాచలం, కమలాకర్ రెడ్డి, పవన్ రెడ్డి, నరేష్ (నాని), పవన్, అభిజిత్, రాము, చక్రపాణి, కిలారి ప్రసాద్, వరుణ్, పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఈ కార్యక్రమం మహిళా సాధికారత, ఐక్యత సమాజంలో మహిళల పాత్రను మరింత బలోపేతం చేయాలనే సంకల్పంతో విజయవంతంగా ముగిసింది. అలాగే రానున్న రోజుల్లో మహిళా సాధికారతకు పెద్దపీట వేయడం కోసం మా శక్తి కొలది పని చేస్తామని తెలిపారు.




## సమాజాభివృద్ధిలో మహిళలే కీలకం:ఎస్సై పి.సంతోష్



ఖమ్మం, రాజముద్ర న్యూస్..

సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమని,మహిళ లేకపోతే సృష్టి లేదని నేలకొండపల్లి ఎస్సై పి.సంతోష్ అన్నారు.అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వర్తిస్తున్న బి.రమాదేవికి ఆయన మహిళ దినోత్సవం శుభాకాంక్షలు తెలిపి, శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లో మహిళలు ఆర్థిక,వైద్య,సైనిక,బోధన,వ్యాపార,నటన,రాజకీయ రంగాలలో రాణిస్తూనే గృహిణిగా కుటుంబ బాధ్యతలను కూడా సమానంగా నిర్వర్తిస్తూ తమ ప్రతిభను చాటుతున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ లతీఫ్, హెడ్ కానిస్టేబుల్ హనుమంతరావు, కానిస్టేబుల్స్ కృష్ణ,శ్రీనివాసరావు,సైదులు,హరి,రాజేష్, చరణ్ సింగ్,శ్రీను, శ్రీనివాసరావు,ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయి






- ఫ్యామిలీ వెల్ఫేర్ ఇన్స్టిట్యూట్ చైర్ పర్సన్ డాక్టర్ కవితా రెడ్డి
- మేరా యువ భారత్ ఆధ్వర్యంలో సికింద్రాబాద్‌లో
- 'అస్మిత లీగ్' పేరుతో మహిళల క్రీడలు, వేడుకల కార్యక్రమం

హైదరాబాద్, మార్చి 8, రాజముద్ర న్యూస్:

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్‌లోని జింఖానా గ్రౌండ్స్‌లో 'అస్మిత లీగ్' కింద భారీ క్రీడలు, వేడుకల కార్యక్రమం నిర్వహించారు. యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖకు చెందిన 'మేరా యువ భారత్' హైదరాబాద్ విభాగం.. భారత క్రీడా ప్రాధికార సంస్థ, ఖేలో ఇండియా, తెలంగాణ జిల్లా క్రీడా ప్రాధికార సంస్థల సహకారంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా చేపట్టింది. ఈ కార్యక్రమంలో 500 మందికి పైగా క్రీడాకారిణులు ఎంతో ఉత్సాహంతో పాల్గొన్నారు.



క్రీడలు, సామాజిక భాగస్వామ్యం ద్వారా మహిళా సాధికారతను ఈ వేడుక ఘనంగా చాటిచెప్పింది. ఈ కార్యక్రమంలో భాగంగా 13 ఏళ్ల లోపు, 13–18 ఏళ్ల మధ్య, 18 ఏళ్ల పైబడిన వివిధ వయో వర్గాల వారికి పరుగు పోటీలను నిర్వహించారు. క్రీడాకారుల ప్రతిభ, వారిలోని పోటీతత్వాన్ని ప్రోత్సహించడానికి 100 మీటర్లు, 200 మీటర్లు, 400 మీటర్ల పరుగు పందాలను అథ్లెటిక్ ఈవెంట్లుగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హెల్త్, ఫ్యామిలీ వెల్ఫేర్ ఇనిస్టిట్యూట్ చైర్‌పర్సన్ డాక్టర్ కవితా రెడ్డి, ప్రసార భారతి (ఆకాశవాణి) అసిస్టెంట్ డైరెక్టర్ సీమా కుమారి, అంతర్జాతీయ హాకీ క్రీడాకారిణి సౌందర్య, తెలంగాణ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ చైర్‌పర్సన్ బీ. మాధవీ, జాతీయ రోయింగ్ క్రీడాకారిణి – ఆసియా క్రీడల ప్రతినిధి కుమారి గీతాంజలి, జిల్లా యువజన, క్రీడా అధికారి నంద కిషోర్ గోకుల్ హాజరయ్యారు. క్రీడలు, ఆరోగ్యం, శారీరక దృఢత్వంలో మహిళల భాగస్వామ్యాన్ని పెంపొందించే ఈ కార్యక్రమాన్ని ఇక్కడికి విచ్చేసిన అతిథులు ప్రశంసించారు. క్రీడలను ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందించుకునే మార్గంగా ఎంచుకోవాలని యువ క్రీడాకారిణులను వారు ప్రోత్సహించారు. విజేతలతో పాటు రెండో స్థానంలో నిలిచిన వారికి ధ్రువీకరణ పత్రాలు, పతకాలను ముఖ్య అతిథులు అందించారు. క్రీడా ప్రయాణాన్ని మరింత ఉత్సాహంగా కొనసాగించాలని ఈ సందర్భంగా వారు క్రీడాకారులను కోరారు. ఈ కార్యక్రమం ఎంతో ఉత్సాహంతో విజయవంతంగా ముగిసింది. క్రీడల ద్వారా మహిళా సాధికారత, సమానత్వం, వేడుకల స్ఫూర్తిని ఈ వేడుక మరోసారి చాటిచెప్పింది.

# ప్రజలకు సేవ చేయడానికే రాజకీయాల్లోకి:



పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి

ఖమ్మం, రాజముద్ర న్యూస్:

ప్రజలకు సేవ చేయడం కోసమే రాజకీయాల్లోకి వచ్చానని,రాజకీయం కోసం సేవ చేయడం లేదని పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి స్పష్టం చేశారు.ఆదివారం పాలేరు నియోజకవర్గంలో ఆయన పర్యటించారు.ఈ సందర్భంగా పలు కార్యక్రమాలకు హాజరయ్యారు.పాలేరు,జుజ్జుల్ రావుపేట, పోచారం, రాజేశ్వరపురం,బీరిశెట్టి గూడెం,కూసుమంచి గ్రామాల్లో పలు వివాహ శుభ కార్యాలకు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. కొత్తూరు, రాజేశ్వరపురం, జుజ్జుల్ రావుపేట గ్రామాల్లో ఇటీవల మరణించిన వారి కుటుంబాలను పరామర్శించి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు.

**గుడి నిర్మాణానికి 50 వేలు విరాళం**

పాలేరు గ్రామంలో నూతనంగా నిర్మించనున్న బంగారు మైసమ్మ ఆలయానికి బిఆర్ఎస్ నాయకులు గోపె రాము కోరిక మేరకు యాభై వేల రూపాయలను విరాళంగా అందించారు.

**సీఎస్ఐ సంఘస్తులు ఘన సన్మానం**

ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో కందాళ ఉపేందర్ రెడ్డి కూసుమంచి మండల కేంద్రంలోని సిఎస్ఐ ఇమ్మానుయేల్ చర్చి విస్తరణ,బలిపీఠం నిర్మాణం కోసం 5 లక్షలు రూపాయలను విరాళంగా అందించారు.ఇటీవల చర్చి అభివృద్ధి,ఆధునీకరణ పనులు పూర్తి కావడంతో సంఘస్తుల కోరిక మేరకు ఆయన చర్చిని సందర్శించారు.ఈ సందర్భంగా ఆయనకి చర్చి సంఘస్తులు పూలు చల్లుతూ ఘన స్వాగతం పలికారు.అనంతరం శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.తమ సహకారానికి రుణపడి ఉంటామని సంఘస్తులు ఆయనకీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు వేముల వీరయ్య,కార్యదర్శి ఆసిఫ్ పాషా,నాయకులు వడిత్య కిషన్,జగిత్య,బాలకృష్ణ, ఆడెపు వెంకటేష్, సతీశ్,సీఎస్ఐ కోదాడ గ్రూప్ చైర్మన్ రెవరెండ్ రమేష్ ,కూసుమంచి పాస్ట్రేట్ చైర్మన్ శ్రీనివాస్,పార్టీ శ్రేణులు,తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ బీ ఆర్ కాంప్లెక్స్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం




శేరిలింగంపల్లి, రాజముద్ర న్యూస్:

అట్టేపల్లి లక్ష్మీనారాయణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అట్టేపల్లి రామప్రభు ఆధ్వర్యంలో మియాపూర్ ఆర్‌బీఆర్ కాంప్లెక్స్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా కాలనీ మహిళలు, పిల్లల కోసం పలు వినోదాత్మక ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ హాజరై మహిళలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వాటర్ బాటిల్ ఫిల్లింగ్, మ్యూజికల్ చైర్, ప్రొటెక్ట్ యువర్ బెలూన్, టగ్ ఆఫ్ వార్ వంటి ఆటలు నిర్వహించగా మహిళలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీలలో విజేతలకు ప్రథమ బహుమతిగా రూ.5000 విలువైన గిఫ్ట్, ద్వితీయ బహుమతిగా రూ.3000 విలువైన గిఫ్ట్ పాల్గొన్న వారందరికీ ప్రోత్సాహక బహుమతులు కూడా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సుమారు 500 కి పైగా కాలనీ సభ్యులు, మహిళలు, పిల్లలు ఏ.ఆర్.పి టీమ్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమానికి హాజరైన వారందరికీ భోజన ఏర్పాట్లు కూడా చేశారు. అందరి సహకారంతో ఆర్‌బీఆర్ కాంప్లెక్స్‌లో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు విజయవంతంగా ముగిశాయి.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



బోడుప్పల్, రాజముద్ర న్యూస్: అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు వివేకానందనగర్ కాలనీ లో జరిగాయి. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మహిళా మోర్చా నాయకురాలు సుగుణా రెడ్డి ముఖ్య అతిథిగా, ప్రత్యేక అతిథులుగా జిల్లా బీజేపీ నాయకురాలు పద్మ మహేశ్వర్ రెడ్డి, జిల్లా మహిళా మోర్చా నాయకురాలు బూషి సంధ్య, దీప్షిక, రాధిక, అంపటి మమతా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ మహిళలు అన్నరంగాలలో సాధికారత దిశగా ముందుకొచ్చి ఏ రంగంలో ఎవరికీ తీసిపోరు అనే విషయాన్ని ఎప్పటికప్పుడు తమ ప్రతిభతో రుజువు చేస్తోన్న సమాజంలో మనముండడం గర్వకారణమన్నారు. నరేంద్ర మోదీ పాలనలో దేశవ్యాప్తంగా మహిళల ప్రగతి కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టారని, మహిళలకు కేంద్ర ప్రభుత్వంలో మంత్రి పదవులతో పాటు చట్టసభల్లో రిజర్వేషన్లను సైతం కల్పించారని కొనియాడారు. గత 13 సంవత్సరాలుగా మహిళలను




ప్రోత్సహించేందుకు, వివిధ రంగాలలో రాణిస్తున్న మహిళలను అభినందించేందుకు ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా మహిళ వికాస్ అనే పేరుతో మహిళల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న సిలివేరు శ్యామారాణి శంకర్ దంపతులను అభినందించారు. ఈ కార్యక్రమంలో బొడ్డు సంధ్య, సరిత, విజయలక్ష్మి , కొండా విజయ, రజిని, సిలివేరు బక్షపమ్మ, సిలివేరు కావ్య, ధరమ్ కుమార్, సీటోళ్ల జైకిషన్, కొండా ఐలయ్య యాదవ్, ధర్మ రాజి రెడ్డి, జైపాల్ రెడ్డి, రమేష్ గౌడ్, స్థానిక మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

**మాజీ కార్పొరేటర్ కె సుభాష్ నాయక్**

**మేడిపల్లి డివిజన్ ఈస్ట్ శ్రీ సాయి నగర్ కాలనీలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు**

**మేడిపల్లి, రాజముద్ర న్యూస్:** మహిళలు అన్ని రంగాల్లో ముందుండి సమాజాన్ని నడి పించాలని, రాజకీయాల్లో లభిస్తున్న 50 శాతం అవకా శాలను సద్వినియోగం చేసుకోవాలని మాజీ కార్పొరేటర్ కేతావత్ సుభాష్ నాయక్ ఆకాంక్షించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆదివారం మల్కాజ్గిరి నగరపాలక సంస్థ పరిధిలోని బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని మేడిపల్లి 9వ డివిజన్ లోగల ఈస్ట్ శ్రీ సాయి నగర్ కాలనీలో శ్రీ సాయి నగర్ కాలనీ ఈస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కేతావత్ సుభాష్ నాయక్ మహిళలకు దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సుభాష్ నాయక్ మాట్లాడుతూ.. నేటి సమాజంలో మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణిస్తున్నారని కొనియాడారు. మహిళా సాధికారతతోనే సామాజిక అభివృద్ధి సాధ్యమని, ప్రతి మహిళా తనలోని నైపుణ్యాన్ని వెలికితీసి విజయవంతం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు కృష్ణ కాంత్, ఉపాధ్యక్షులు పంగ శ్రీనివాస్, ఉపాధ్యక్షురాలు అరుణ,



మాజీ అధ్యక్షులు క్రాంతి గౌడ్, సత్యనారాయణ, శ్రీనివాస్ గౌడ్, రాజు, దీపక్ రెడ్డి, లింగు నాయక్, మల్లేష్ నాయక్, హేమంత్ నాయక్, వార్డ్ ఆఫీసర్ గోవింద్, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## సంపాదకీయం

# భారత్‌తో స్నేహం కోరుతున్న చైనా..

### భారత్‌తో స్నేహం కోరుకుంటున్న చైనా..


### ప్రత్యర్థులం కాదంటూ డ్రాగన్ మంత్రి కీలక వ్యాఖ్యలు

**భారత్, చైనాలు ప్రత్యర్థులుగా కాకుండా స్నేహపూర్వక దేశాలుగా ఉండాలని డ్రాగన్ ఆకాంక్షించింది. రెండు దేశాల మధ్య పరస్పర విశ్వాసం, సహకారం పెరగాలని.. ఒక దేశ అభివృద్ధిని మరో దేశం అవకాశంగా చూడాలని తెలిపింది. మోదీ-జిన్‌పింగ్ భేటీల తర్వాత మంచి సంబంధాలు పెరిగాయని.. వాణిజ్యం గరిష్ఠ స్థాయికి చేరున్నట్లు తెలిపింది. ప్రపంచ ఆర్థిక ఒత్తిళ్లు, అంతర్జాతీయ ఉద్రిక్తతల వేళ భారత్‌తో స్నేహం కోసం ఆరాటపడుతున్న చైనా.. సరిహద్దుల్లో శాంతిని కొనసాగిస్తూ, అభివృద్ధిపై దృష్టి సారించాలని పిలుపునిచ్చింది.**

అంతర్జాతీయ రాజకీయాల్లో ఆకస్మిక మార్పులు చోటుచేసుకుంటున్నాయి. ఒకప్పుడు సరిహద్దుల్లో కత్తులు దూసిన చైనా.. ఇప్పుడు భారత్‌తో స్నేహం కోసం గట్టి ప్రయత్నాలే చేస్తోంది. ప్రస్తుతం పశ్చిమాసియాలో పెరుగుతున్న ఉద్రిక్తతలు.. ప్రపంచ ఆర్థిక పరిణామాలతో చైనాను ఆలోచనలో పడినట్లు కనిపిస్తోంది. ఈ నేపథ్యంలోనే తాజాగా బీజింగ్‌లో జరిగిన 14వ నేషనల్ కాంగ్రెస్ సెషన్ సందర్భంగా చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు అంతర్జాతీయ స్థాయిలో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఈ సందర్భంగా భారత్, చైనాలు ఒకరినొకరు శత్రువులుగా చూసుకోవాల్సిన అవసరం లేదని వాంగ్ యీ తేల్చి చెప్పారు. భారత్, చైనాలు ప్రత్యర్థులు కాదని.. అభివృద్ధిలో భాగస్వాములం కావాలని పిలుపునిచ్చారు. ఒకరికి మరొకరు ముప్పు అని భావించకుండా.. ఒకరి అభివృద్ధి మరొకరికి అవకాశంగా మారాలని ఆకాంక్షించారు. రెండు దేశాలు గ్లోబల్ సౌత్‌లో కీలక సభ్యులు అని.. సాంస్కృతికంగా మంచి సంబంధాలను కలిగి ఉన్నాయని గుర్తు చేశారు.

### మోదీ-జిన్‌పింగ్ భేటీతో మారిన చిత్రం

2020 గల్వాన్ లోయలో ఉద్రిక్తతల తర్వాత భారత్-చైనా మధ్య సంబంధాలు దారుణంగా పడిపోయాయి. అయితే గతేడాది కజాన్ వేదికగా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ.. చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ భేటీ అయిన తర్వాత పరిస్థితుల్లో మార్పు ప్రారంభమైంది. ఆ తర్వాత గతేడాది తియాంజిన్‌లో జరిగిన సమావేశం భారత్, చైనా సంబంధాలను మరింత బలోపేతం చేసిందని వాంగ్ యీ తెలిపారు. ప్రస్తుతం రెండు దేశాల మధ్య వాణిజ్యం గరిష్ట స్థాయికి చేరుకోవడం విశేషమని అన్నారు. సరిహద్దుల్లో శాంతిని కొనసాగిస్తూ.. అభివృద్ధిపై దృష్టి సారించాలని చైనా కోరుకుంటోంది. ప్రస్తుతం ఆర్థిక ఒత్తిడితో చైనా సతమతం అవుతోంది. అదే సమయంలో అగ్రరాజ్యం అమెరికా విధిస్తున్న ఆంక్షలు.. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం.. ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధం వంటి పరిణామాలు చైనా ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ఇలాంటి క్లిష్ట సమయంలో భారత్ వంటి అతిపెద్ద మార్కెట్ ఉన్న దేశంతో కయ్యానికి దిగడం మరింత ప్రమాదకరమని భావిస్తున్న చైనా.. మనతో స్నేహపూర్వక సంబంధాలు కొనసాగించడమే లాభదాయకమని యోచిస్తోంది. ఈ ఏడాది బ్రిక్స్ కూటమికి భారత్ అధ్యక్షత వహిస్తోంది. వచ్చే ఏడాది చైనా ఆ బాధ్యతలు చేపట్టనుంది. ఈ వేదిక ద్వారా భారత్ చైనా దేశాలు కలిసి పనిచేయాలని వాంగ్ యీ పిలుపునిచ్చారు. అంతరత విషయాల్లో జోక్యం చేసుకోకుండా.. పరస్పర విశ్వాసంతో ముందుకు సాగితే ఆసియా పునరుజ్జీవనం సాధ్యం అవుతుందని వాంగ్ యీ అభిప్రాయం వ్యక్తం చేశారు.



# టెహ్రాన్‌లో మారణహోమం

- పశ్చిమాసియాలో యుద్ధం ఉధృతి
- ఇరాన్‌పై విరుచుకుపడ్డ ఇజ్రాయెల్, అమెరికా
- 16 బాలిస్టిక్ మిస్సైళ్లు, 117 డ్రోన్లతో ఇరాన్ ప్రతిదాడి



**టెహ్రాన్:** పశ్చిమాసియాలో యుద్ధ మేఘాలు కమ్ముకోవడమే కాదు, ఇప్పుడు అగ్నిపర్వతంలా బద్దలయ్యాయి. గత వారం రోజులుగా సాగుతున్న ఉద్రిక్తతలు ఆదివారంతో పరాకాష్టకు చేరాయి. ఇరాన్ రాజధాని టెహ్రాన్‌ను లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయెల్ క్షిపణుల వర్షం కురిపించడంతో ఆ నగరం ఒక్కసారిగా అగ్నిగుండంగా మారిపోయింది. ఎటు చూసినా పేలుళ్ల శబ్దాలు, మంటల పొగలతో యుద్ధ భయానక దృశ్యాలు కళ్లముందు కదలాడుతున్నాయి. ముఖ్యంగా టెహ్రాన్ తూర్పు, దక్షిణ ప్రాంతాలపై ఇజ్రాయెల్ యుద్ధ విమానాలు కనికరం లేకుండా విరుచుకుపడ్డాయి. అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా జరిపిన ఈ భీకర దాడుల్లో ఇరాన్‌కు చెందిన అనేక యుద్ధ విమానాలు నేలమట్టమవడమే కాకుండా, ఆ దేశ ఆర్థిక మూలధారమైన భారీ చమురు నిల్వ కేంద్రాలు ధ్వంసమయ్యాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ యుద్ధంలో మరింత దూకుడు ప్రదర్శిస్తున్నారు. అమెరికాతో చర్చలు జరిపే ప్రసక్తే లేదన్న ఇరాన్ ప్రకటనపై ఆయన తీవ్రంగా స్పందించారు. ఇరాన్‌పై దాడులను మరింత తీవ్రతరం చేస్తామని, ఆ దేశాన్ని బేషరతుగా లొంగిపోయేలా చేస్తామని శపథం చేశారు. భూమిపై ఉన్న ఒక పెద్ద క్యాన్సర్‌ను తాము తొలగిస్తున్నామని, తాము చేస్తున్న ఈ పని కేవలం అమెరికా, ఇజ్రాయెల్‌కు మాత్రమే కాకుండా యావత్ ప్రపంచానికి మేలు చేస్తుందని ట్రంప్ వ్యాఖ్యానించడం గమనార్హం. మినాబ్‌లోని బాలికల పాఠశాలపై ఇరానే దాడి చేసిందన్న తీవ్ర ఆరోపణలు చేసిన ట్రంప్, ఇరాన్ నౌకాదళాన్ని తాము ఇప్పటికే పూర్తిగా తుడిచిపెట్టేశామని ధీమా వ్యక్తం చేశారు. మరోవైపు ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెన్యామిన్ నెతన్యాహు తనదైన శైలిలో హెచ్చరికలు జారీ చేశారు. ఇరాన్‌కు "ముందుంది ముసళ్ల పండగ" అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు యుద్ధం ఎంత తీవ్రస్థాయికి చేరుతుందో సూచిస్తున్నాయి. కేవలం శనివారం ఒక్క రోజే ఇరాన్‌లోని 300 లక్ష్యాలపై దాడులు చేశామని ప్రకటించిన ఇజ్రాయెల్, యుద్ధం ఇక్కడితో ఆగదని స్పష్టం చేసింది. తదుపరి దశలో ఇరాన్‌కు ఊహించని "సర్ప్రైజ్‌లు" ఇస్తామని నెతన్యాహు ప్రకటించడంతో, పశ్చిమాసియాలో ఏ క్షణంలో ఏం జరుగుతుందోనన్న ఆందోళన నెలకొంది. ఈ యుద్ధ తంత్రంలో బ్రిటన్ సహకరించకపోవడంపై ట్రంప్ అసహనం వ్యక్తం చేయడం అంతర్జాతీయ రాజకీయాల్లో కొత్త చర్చకు దారితీసింది. యుద్ధం కేవలం ఇరాన్, ఇజ్రాయెల్ సరిహద్దులకే పరిమితం కాకుండా గల్ఫ్ దేశాలకు కూడా పాకింది. ఆదివారం ఉదయం ఇరాన్ నుంచి ప్రయోగించిన 16 బాలిస్టిక్ క్షిపణులు, 117కు పైగా డ్రోన్లు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ వైపు దూసుకొచ్చాయి. అయితే యూఏఈ రక్షణ మంత్రిత్వ శాఖ అప్రమత్తంగా వ్యవహరించి అన్ని క్షిపణులను విజయవంతంగా అడ్డుకుంది. మెజారిటీ డ్రోన్లను కూల్చివేసినా, నాలుగు డ్రోన్లు తమ భూభాగంలో పడ్డాయని యూఏఈ అధికారులు ధ్రువీకరించారు. ఇటువంటి ముప్పులను ఎదుర్కోవడానికి తమ సైన్యం సర్వసన్నద్ధంగా ఉందని వారు స్పష్టం చేశారు. ఈ దాడుల ప్రభావంతో దుబాయ్‌లోని ప్రసిద్ధ 23 మెరినా టవర్ దెబ్బతినడం స్థానికులను భయాందోళనలకు గురిచేస్తోంది. ప్రతీకారేచ్ఛతో రగిలిపోతున్న ఇరాన్, గల్ఫ్ దేశాల్లోని అమెరికా స్థావరాలను లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తోంది. గత రాత్రి బహ్రెయిన్‌లోని అమెరికా స్థావరం, ఇరాక్‌లోని అమెరికా ఎంబసీ, ఇర్బిల్ విమానాశ్రయంపై ఇరాన్ క్షిపణులతో విరుచుకుపడింది. పొరుగు దేశాల నుంచి తమపై దాడులు జరిగితే తాము ఊరుకోబోమని ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్ గట్టి హెచ్చరికలు జారీ చేశారు. అయితే ఇతర దేశాల ప్రజలకు హాని చేయడం తమ ఉద్దేశం కాదని, కేవలం తమ ఆత్మరక్షణ కోసమే స్పందిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. లొంగిపోయే ప్రసక్తే లేదని తేల్చిచెప్పిన ఆయన, తమ పొరుగు దేశాలకు కలిగిన అసౌకర్యానికి క్షమాపణలు కోరడం విశేషం.

## గల్ఫ్ దేశాలకు ఇరాన్ అధ్యక్షుడి క్షమాపణలు

**టెహ్రాన్, మార్చి 7:** గల్ఫ్ దేశాలకు ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజిష్కియాన్ క్షమాపణలు చెప్పారు. ఇరుగుపొరుగు దేశాలపై క్షిపణులు, డ్రోన్ దాడులు చేసే ఉద్దేశం తమకు లేదని చెప్పారు. అయితే ఆయా దేశాలు తమ భూభాగాల నుంచి ఇరాన్‌పై దాడిని ప్రారంభించకుంటే తాము కూడా దాడి చేయమని అన్నారు. ఇరాన్ తాత్కాలిక నాయకత్వ మండలి ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్టు చెప్పారు. గల్ఫ్ దేశాల్లోని అమెరికా స్థావరాలు లక్ష్యంగా ఇరాన్ దాడులు కొనసాగిస్తున్న నేపథ్యంలో ఆ దేశం తాజా ప్రకటనతో ఉద్రిక్తతలు సడలే అవకాశం ఉంది. ఘర్షణల కారణంగా పొరుగుదేశాల్లో అనిశ్చితి తలెత్తడంపైనా పెజిష్కియాన్ క్షమాపణలు చెప్పారు. గల్ఫ్ ప్రాంతంలో సంక్షోభం మరింత విస్తరించాలని ఇరాన్ కోరుకోవడం లేదని అన్నారు. 'ఇరాన్ జరిపిన దాడులకు పొరుగు దేశాలకు వ్యక్తిగతంగా, ఇరాన్ తరఫున క్షమాపణలు



తెలియజేసుకుంటున్నాను' అని ఆయన పేర్కొన్నట్టు ఏఎఫ్‌పీ వార్తా సంస్థ తెలిపింది. పొరుగుదేశాలపై దాడులు చేయమని ఇరాన్ అధ్యక్షుడు ఓవైపు చెబుతూనే మరోవైపు అమెరికా-ఇజ్రాయెల్ ఒత్తిళ్లకు తలవంచే ప్రసక్తే లేదని చెప్పారు. ఇరాన్ ప్రజలు ఎన్నడూ లొంగిపోరని, ఇరాన్‌ను లొంగదీసు కోవచ్చని అనుకునే వాళ్లు ఎప్పటికీ సక్సెస్ కారని, తమ దేశాన్ని తాము కాపాడుకుంటామని మీడియాతో మాట్లాడుతూ ఆయన చెప్పారు. కాగా, పొరుగుదేశాలపై దాడి చేయమని ఇరాన్ అధ్యక్షుడు ప్రకటించిన ప్పటికీ గల్ఫ్ ప్రాంతంలో ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. దుబాయ్, అబుదాబి వంటి ప్రధాన నగరాల్లో పేలుళ్లు వినిపిస్తున్నాయి. క్షిపణులు, డ్రోన్‌లను ఎయిర్ డిఫెన్స్ సిస్టంలు అడ్డుకుంటున్న శబ్దాలు వినిపిస్తున్నాయి. విమానాశ్రయం సమీపంలో పెద్ద శబ్దం వినిపించడంతో దుబాయ్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఆపరేషన్లను శనివారం నాడు నిలిపివేశారు. ఇది చిన్న ఘటనేనని, అయితే ప్రయాణికుల భద్రత రీత్యా విమాన సర్వీసులను రద్దు చేశామని అధికారులు తెలిపారు. తాజా ఘర్షణల్లో ప్రాణనష్టం కూడా భారీగానే ఉన్నట్టు చెబుతున్నారు. ఇరాన్‌లో 1,200మంది ప్రాణాలు కోల్పోగా, లెబనాన్‌లో సుమారు 200 మంది ఇజ్రాయెల్‌లో డజను మంది ప్రాణాలు కోల్పోయారు. ఉద్రిక్తతల నేపథ్యంలో ఆరుగురు అమెరికా సైనికులు మరణించినట్టు చెబుతున్నారు. గల్ఫ్ వ్యాప్తంగా ఎయిర్ ట్రావెల్‌కు అంతరాయం కలగడంతో వేలాది విమానాలు రద్దవుతున్నాయి. క్షిపణులు, డ్రోన్ దాడుల భయంలో పలు దేశాలు తమ గగనతలాన్ని మూసివేశాయి.

# ఇదేం పద్ధతి!

### రాష్ట్రపతిని అగౌరవపరుస్తారా..

## టీఎంసీ సర్కార్ తీరుపై ప్రధాని మోదీ ఫైర్



**ఢిల్లీ:** బెంగాల్‌లోని టీఎంసీ ప్రభుత్వం రాష్ట్రపతి ద్రౌపది ముర్మును అగౌరవపరిచిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విమర్శించారు. ఇది సిగ్గుచేటు అని అన్నారు. బెంగాల్‌లోని సిలిగురిలో రాష్ట్రపతి సమావేశానికి వేదిక లేకపోవడం, ప్రోటోకాల్ లేకపోవడంపై రాష్ట్రపతి కలతచెందారు. "బహుశా రాష్ట్ర ప్రభుత్వానికి గిరిజనుల సంక్షేమం గురించి పట్టింపు లేదు, అందుకే ఇక్కడికి రాకుండా అడ్డుకున్నారు." అని రాష్ట్రపతి ముర్ము ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రపతి ప్రకటనపై ప్రధాని మోదీ తీవ్రంగా స్పందించారు. సోషల్ మీడియా వేదికగా బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తీరుపై మండిపడ్డారు. "ఇది సిగ్గుచేటు, ఇంతకు ముందు ఎప్పుడూ జరగలేదు. ప్రజాస్వామ్యంలో గిరిజన వరాల సాధికారతపై నమ్మకం ఉన్న ప్రతి ఒక్కరూ నిరాశ చెందారు. గిరిజన సమాజం నుండి వచ్చిన రాష్ట్రపతి వ్యక్తం చేసిన బాధ, ఆవేదన భారతదేశ ప్రజలను తీవ్రంగా బాధపెట్టింది" అని ప్రధాని అన్నారు. బెంగాల్‌లోని టిఎంసి ప్రభుత్వం నిజంగా అన్ని పరిమితులను దాటిందని ఆయన అన్నారు. రాష్ట్రపతికి జరిగిన ఈ అవమానానికి వారి ప్రభుత్వం బాధ్యత వహించాలి. శాంతల్ సంస్కృతి వంటి ముఖ్యమైన అంశాన్ని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడం దురదృష్టకరమని ప్రధాన మంత్రి మోదీ పేర్కొన్నారు. ఇదిలావుంటే, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శనివారం పశ్చిమ బెంగాల్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా రాష్ట్రపతిని స్వాగతించడానికి ముఖ్యమంత్రి కానీ, మరే ఇతర మంత్రి కూడా హాజరు కాలేదు. బాగ్డోగ్రా విమానాశ్రయానికి సమీపంలోని గోసాయ్‌పూర్‌లో జరిగిన ఒక కార్యక్రమానికి రాష్ట్రపతి హాజరయ్యారు. కానీ రాష్ట్ర యంత్రాంగం అక్కడ కార్యక్రమానికి అనుమతి నిరాకరించారు. భద్రత, ఇతర లాజిస్టికల్ కారణాలను చూపుతూ అధికారులు వేదికను బాగ్డోగ్రా విమానాశ్రయం సమీపంలోని గోసాయిపూర్ కు మార్చారు. అంతేకాదు విమానాశ్రయంలో రాష్ట్రపతిని స్వాగతించడానికి హాజరైన ఏకైక ప్రతినిధి సిలిగురి మేయర్ గౌతమ్ దేబ్. ప్రోటోకాల్ ప్రకారం, ముఖ్యమంత్రి లేదా రాష్ట్ర ప్రభుత్వ మంత్రి సాధారణంగా రాష్ట్రపతిని స్వాగతించడానికి హాజరవుతారు. ఈ నేపథ్యంలో ప్రధాని మోదీ ఘాటుగా స్పందించారు. రాష్ట్రపతి పదవి రాజకీయాలకు అతీతమని, ఈ పదవి పవిత్రతను ఎల్లప్పుడూ గౌరవించాలని ప్రధాని మోదీ అన్నారు. పశ్చిమ బెంగాల్ లో మమతా బెనర్జీ నేతృత్వంలోని టీఎంసీ ప్రభుత్వం, ఇప్పటికైనా జ్ఞానానికి వస్తాయని ప్రధాని మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు.

### ఇది తీవ్రంగా పరిగణించాల్సిన విషయం: ధర్మేంద్ర ప్రధాన్

డార్జిలింగ్ పర్యటనలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వ్యక్తం చేసిన ఆందోళనలు పరిపాలనా వైఫల్యాన్ని స్పష్టంగా చూపుతున్నాయి అని కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ అన్నారు. అత్యున్నత రాజ్యాంగ పదవిలో ఉన్న రాష్ట్రపతి స్వయంగా ఏర్పాట్లపై బాధ వ్యక్తం చేయాల్సి రావడం తీవ్రంగా పరిగణించాల్సిన విషయమని పేర్కొన్నారు. రాష్ట్రపతి కార్యాలయంపై నిర్లక్ష్యం లేదా అవమానం దేశ గౌరవానికే భంగం కలిగిస్తుందని ఆయన అన్నారు. రాజ్యాంగ పదవుల గౌరవం ఎప్పుడూ రాజకీయాలకు అతీతంగా ఉండాలని, ఆదివాసీ సమాజాన్ని గౌరవించే కార్యక్రమాలు మరింత బాధ్యతతో నిర్వహించాల్సిన అవసరం ఉందని ట్వీట్‌లో తెలిపారు.

### ఇది టీఎంసీ ప్రభుత్వంలోని కుళ్ళు బయటపడింది: అమిత్ షా

బెంగాల్ సర్కార్ తీరుపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఘాటుగా విమర్శించారు. రాష్ట్రానికి వచ్చిన రాష్ట్రపతి ద్రౌపది ముర్మును అవమానించడం దారుణమన్నారు. "రాష్ట్రపతి ప్రోటోకాల్ పట్ల స్పష్టమైన నిర్లక్ష్యం చూపించారని, దేశ ప్రథమ పౌరురాలిని అవమానించారని" ఆరోపించారు. సోషల్ మీడియా ఎక్స్‌ఖాతాలో లో ఒక పోస్ట్‌లో, తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వం పాలనను అరాచక ప్రవర్తనగా అభివర్ణించారు. ఈ సంఘటన రాష్ట్ర ప్రభుత్వ పనితీరును బయటపెట్టిందని, ఇది రాజ్యాంగ హక్కులను ఉల్లంఘించినట్లే అన్నారు. రాష్ట్రపతిని అగౌరవపరిచారని ఆరోపించారు. "ఇది టిఎంసి ప్రభుత్వంలోని కుళ్ళును బయటపెడుతుంది. ఇది పౌరుల రాజ్యాంగ హక్కులను ఇష్టానుసారంగా ఉల్లంఘించడమే కాకుండా, భారత రాష్ట్రపతిని నిరంకుశత్వంతో వ్యవహరించారు" అని కేంద్ర హోం మంత్రి అన్నారు. అత్యున్నత రాజ్యాంగ పదవికి చూపిన అగౌరవం.. దేశానికి, భారత రాజ్యాంగ ప్రజాస్వామ్య విలువలకు అవమానం అని అమిత్ షా అన్నారు. నేడు, ప్రజాస్వామ్యాన్ని విశ్వసించే ప్రతి పౌరుడు తీవ్ర బాధతో ఉన్నారు" అని ఆయన అన్నారు. అయితే , బెంగాల్ ముఖ్యమంత్రి మమత బెనర్జీకి వివాదాలు కొత్త కాదు.. కేంద్రంతో మొదలైన వివాదం ఈసీకి చేరుకుంది. తరువాత గవర్నర్‌తో కూడా ఆమె చాలా సార్లు గొడవ పడ్డారు. ఇప్పుడు ఏకంగా రాష్ట్రపతి ప్రోటోకాల్ వివాదంలో దీదీ ఇరుక్కోవడం సంచలనం రేపింది.

# ఒక్క నిర్ణయంతో ప్రతి ఏటా రూ.6800 కోట్లు వస్తున్నాయి! వారెన్ బఫెట్ 8 సూత్రాలతో మీరు కూడా..



వారెన్ బఫెట్ 1988లో కోకా-కోలాలో పెట్టిన పెట్టుబడి ఇప్పటికీ ఏటా రూ. 6,800 కోట్లకు పైగా సంపాదిస్తోంది. దీర్ఘకాలిక దృక్పథం, వ్యాల్యూ ఇన్వెస్ట్‌మెంట్, భావోద్వేగ నియంత్రణ వంటి 8 కీలక నియమాలతో బఫెట్ అపారమైన సంపదను ఎలా సృష్టించారో ఇప్పుడు తెలుసుకుందాం.. ఒక్క నిర్ణయంతో ప్రతి ఏటా రూ.6800 కోట్లు వస్తున్నాయి! వారెన్ బఫెట్ 8 సూత్రాలతో మీరు కూడా.. ప్రపంచంలో అత్యంత సక్సెస్‌ఫుల్ ఇన్వెస్టర్ ఎవరు అని పెట్టుబడుల గురించి కాసింత నాలెడ్జ్ ఉన్న ఎవరైనా చెప్పేస్తారు.. వారెన్ బఫెట్ అని. 95 ఏళ్ల బఫెట్ 1988లో తీసుకున్న ఒక నిర్ణయం ఇప్పటికీ అతనికి అపారమైన లాభాలను తెస్తోంది. కేవలం ఒక్క స్టాక్ నుంచే అతను ప్రతి ఏటా రూ.6,800 కోట్లు సంపాదిస్తాడు. బఫెట్ కంపెనీ బెర్క్‌షైర్ హాత్వే 1988లో కోకా-కోలాలో సుమారు 1.3 బిలియన్ డాలర్లు (ఆ సమయంలో సుమారు రూ.108 కోట్లు) పెట్టుబడి పెట్టింది. ఆ సమయంలో చాలా మంది విమర్శకులు అతన్ని ఎగతాళి చేశారు. అది కేవలం చక్కెర పానీయాలు అమ్మే కంపెనీ అని అన్నారు. కానీ బఫెట్ నిరుత్సాహపడలేదు. షేర్లను అమ్మే బదులు, అతను మరిన్ని కొనుగోళ్లు కొనసాగించాడు. ఫలితంగా బఫెట్ ప్రతి సంవత్సరం కోకా-కోలా నుండి సుమారు 816 మిలియన్ డాలర్లు (రూ.6,800 కోట్లు)కు పైగా డివిడెండ్‌లను పొందుతున్నాడు. యాహూ ఫైనాన్స్ ప్రకారం.. 1987 మార్కెట్ పతనం తర్వాత పెట్టుబడిదారులు భయాందోళనలకు గురవుతున్నప్పుడు బఫెట్ కోకా-కోలా షేర్లను కొనుగోలు చేయాలని నిర్ణయించుకున్నాడు. కంపెనీ ప్రపంచ బ్రాండ్ విలువ, క్రమంగా పెరుగుతున్న లాభాలు, బలమైన నగదు ప్రవాహంపై అతను నమ్మకంగా ఉన్నాడు. 1990ల ప్రారంభం నాటికి, బఫెట్ దాదాపు 400 మిలియన్ షేర్లను సేకరించాడు. ఒక్క నిర్ణయంతో ప్రతి ఏటా రూ.6800 కోట్లు వస్తున్నాయి! వారెన్ బఫెట్ 8 సూత్రాలతో మీరు కూడా..వారెన్ బఫెట్ 1988లో కోకా-కోలాలో పెట్టిన పెట్టుబడి ఇప్పటికీ ఏటా రూ. 6,800 కోట్లకు పైగా సంపాదిస్తోంది. దీర్ఘకాలిక దృక్పథం, వ్యాల్యూ ఇన్వెస్ట్‌మెంట్, భావోద్వేగ నియంత్రణ వంటి 8 కీలక నియమాలతో బఫెట్ అపారమైన సంపదను ఎలా సృష్టించారో ఇప్పుడు తెలుసుకుందాం.. ఒక్క నిర్ణయంతో ప్రతి ఏటా రూ.6800 కోట్లు వస్తున్నాయి! వారెన్ బఫెట్ 8 సూత్రాలతో మీరు కూడా..ప్రపంచంలో అత్యంత సక్సెస్‌ఫుల్ ఇన్వెస్టర్ ఎవరు అని పెట్టుబడుల గురించి కాసింత నాలెడ్జ్ ఉన్న ఎవరైనా చెప్పేస్తారు.. వారెన్ బఫెట్ అని. 95 ఏళ్ల బఫెట్ 1988లో తీసుకున్న ఒక నిర్ణయం ఇప్పటికీ అతనికి అపారమైన లాభాలను తెస్తోంది. కేవలం ఒక్క స్టాక్ నుంచే అతను ప్రతి ఏటా రూ.6,800 కోట్లు సంపాదిస్తాడు.బఫెట్ కంపెనీ బెర్క్‌షైర్ హాత్వే 1988లో కోకా-కోలాలో సుమారు 1.3 బిలియన్ డాలర్లు (ఆ సమయంలో సుమారు రూ.108 కోట్లు) పెట్టుబడి పెట్టింది. ఆ సమయంలో చాలా మంది విమర్శకులు అతన్ని ఎగతాళి చేశారు. అది కేవలం చక్కెర పానీయాలు అమ్మే కంపెనీ అని అన్నారు. కానీ బఫెట్ నిరుత్సాహపడలేదు. షేర్లను అమ్మే బదులు, అతను మరిన్ని కొనుగోళ్లు కొనసాగించాడు. ఫలితంగా బఫెట్ ప్రతి సంవత్సరం కోకా-కోలా నుండి సుమారు 816 మిలియన్ డాలర్లు (రూ.6,800 కోట్లు)కు పైగా డివిడెండ్‌లను పొందుతున్నాడు. యాహూ ఫైనాన్స్ ప్రకారం.. 1987 మార్కెట్ పతనం తర్వాత పెట్టుబడిదారులు భయాందోళనలకు గురవుతున్నప్పుడు బఫెట్ కోకా-కోలా షేర్లను కొనుగోలు చేయాలని నిర్ణయించుకున్నాడు. కంపెనీ ప్రపంచ బ్రాండ్ విలువ, క్రమంగా పెరుగుతున్న లాభాలు, బలమైన నగదు ప్రవాహంపై అతను నమ్మకంగా ఉన్నాడు. 1990ల ప్రారంభం నాటికి, బఫెట్ దాదాపు 400 మిలియన్ షేర్లను సేకరించాడు.

# బిట్ కాయిన్స్ అమ్మి రూ.20 కోట్లు సంపాదించిన కియోసాకి! ఈ డబ్బును ఎక్కడ పెట్టుబడి పెడుతున్నారో తెలుసా?

రిచ్ డాడ్ పూర్ డాడ్ రచయిత రాబర్ట్ కియోసాకి తన బిట్‌కాయిన్ పెట్టుబడులను విక్రయించి 2.25 మిలియన్ డాలర్ల లాభం పొందారు. ఈ డబ్బుతో రెండు సర్జరీ కేంద్రాలు, ఒక బిల్‌బోర్డ్ వ్యాపారంలో పెట్టుబడి పెడుతున్నారు. నగదు ప్రవాహాన్ని పెంచుకోవడమే తన లక్ష్యమని, భవిష్యత్తులో తిరిగి బిట్‌కాయిన్ కొనుగోలు చేస్తానని కియోసాకి వెల్లడించారు. బిట్ కాయిన్స్ అమ్మి రూ.20 కోట్లు సంపాదించిన కియోసాకి! ఈ డబ్బును ఎక్కడ పెట్టుబడి పెడుతున్నారో తెలుసా? రిచ్ డాడ్ పూర్ డాడ్ రచయిత రాబర్ట్ కియోసాకి తన బిట్ కాయిన్ పెట్టుబడులను ఉపసంహరించుకున్నారు. అంటే గతంలో కొన్న బిట్ కాయిన్లు తాజాగా అమ్మేశారు. బిట్‌కాయిన్ పెట్టుబడులను విక్రయించి సుమారు 2.25 మిలియన్ డాలర్లు (సుమారు రూ.20.16 కోట్లు) పొందారు. అయితే ఇంత డబ్బును ఆయన మళ్లీ ఎక్కడ పెట్టుబడి పెడతాడనే దానిపై అందరిలో ఆసక్తి నెలకొంది. ఆ విషయాన్ని ఆయనే స్వయంగా ఎక్స్‌లో తెలిపారు. కొన్నేళ్ల క్రితం కేవలం 6 వేల డాలర్ల(సుమారు రూ.5 లక్షలు)తో బిట్ కాయిన్స్ కొనుగోలు చేశారు. ఒక రకంగా రూ.5 లక్షలు బిట్ కాయిన్స్‌లో పెట్టుబడి పెట్టారు. ఇప్పుడు వాటిని అమ్మి రూ.20.16 కోట్లు పొందారు. భారీ లాభాన్ని అందుకున్నారు. ఈ విక్రయం గురించి చెబుతూ.. నగదు ప్రవాహాన్ని సృష్టించాలి, ఆ నగదు ప్రవాహాన్ని ఉపయోగించి కొత్త ఆస్తులను కొనుగోలు చేయాలని అని కియోసాకి తెలిపారు. బిట్‌కాయిన్ అమ్మకం ద్వారా తనకు వచ్చిన డబ్బును రెండు రంగాలలో పెట్టుబడి పెట్టనున్నట్లు కియోసాకి వెల్లడించారు. రెండు సర్జరీ కేంద్రాలను కొనుగోలు చేయడం, బిల్‌బోర్డ్ వ్యాపారం. ఈ పెట్టుబడి వచ్చే ఫిబ్రవరి నుండి నెలకు దాదాపు 27,500 డాలర్లు పన్ను లేకుండా సంపాదిస్తుందని ఆయన అంచనా వేశారు. ఈ కొత్త ఆదాయాన్ని తన మునుపటి రియల్ ఎస్టేట్ ఆదాయాలకు జోడించినప్పుడు, తన మొత్తం నెలవారీ నగదు ప్రవాహం నెలకు లక్షల డాలర్లకు చేరుకుంటుందని ఆయన అన్నారు. తన పోస్ట్‌లో బిట్‌కాయిన్ పట్ల తనకు నేటికీ అంతే నమ్మకం ఉందని పేర్కొన్నారు. తన కొత్త ఆదాయంతో మళ్లీ బిట్‌కాయిన్ కొనడం ప్రారంభిస్తానని ఆయన అన్నారు. రాబర్ట్ కియోసాకి తన పోస్ట్‌లో పెట్టుబడి నుండి ఆదాయాన్ని సృష్టించడం, ఆ ఆదాయాన్ని ఉపయోగించి మరిన్ని ఆస్తులను





కొనుగోలు చేయడం వంటి విలువైన విషయాన్ని వెల్లడించారు. బిట్ కాయిన్స్ అమ్మి రూ.20 కోట్లు సంపాదించిన కియోసాకి! ఈ డబ్బును ఎక్కడ పెట్టుబడి పెడుతున్నారో తెలుసా? రిచ్ డాడ్ పూర్ డాడ్ రచయిత రాబర్ట్ కియోసాకి తన బిట్‌కాయిన్ పెట్టుబడులను విక్రయించి 2.25 మిలియన్ డాలర్ల లాభం పొందారు. ఈ డబ్బుతో రెండు సర్జరీ కేంద్రాలు, ఒక బిల్‌బోర్డ్ వ్యాపారంలో పెట్టుబడి పెడుతున్నారు. నగదు ప్రవాహాన్ని పెంచుకోవడమే తన లక్ష్యమని, భవిష్యత్తులో తిరిగి బిట్‌కాయిన్ కొనుగోలు చేస్తానని కియోసాకి వెల్లడించారు. బిట్ కాయిన్స్ అమ్మి రూ.20 కోట్లు సంపాదించిన కియోసాకి! ఈ డబ్బును ఎక్కడ పెట్టుబడి పెడుతున్నారో తెలుసా? రిచ్ డాడ్ పూర్ డాడ్ రచయిత రాబర్ట్ కియోసాకి తన బిట్ కాయిన్ పెట్టుబడులను ఉపసంహరించుకున్నారు. అంటే గతంలో కొన్న బిట్ కాయిన్లు తాజాగా అమ్మేశారు. బిట్‌కాయిన్ పెట్టుబడులను విక్రయించి సుమారు 2.25 మిలియన్ డాలర్లు (సుమారు రూ.20.16 కోట్లు) పొందారు. అయితే ఇంత డబ్బును ఆయన మళ్లీ ఎక్కడ పెట్టుబడి పెడతాడనే దానిపై అందరిలో ఆసక్తి నెలకొంది. ఆ విషయాన్ని ఆయనే స్వయంగా ఎక్స్‌లో తెలిపారు. కొన్నేళ్ల క్రితం కేవలం 6 వేల డాలర్ల(సుమారు రూ.5 లక్షలు)తో బిట్ కాయిన్స్ కొనుగోలు చేశారు. ఒక రకంగా రూ.5 లక్షలు బిట్ కాయిన్స్‌లో పెట్టుబడి పెట్టారు. ఇప్పుడు వాటిని అమ్మి రూ.20.16 కోట్లు పొందారు. భారీ లాభాన్ని అందుకున్నారు. ఈ విక్రయం గురించి చెబుతూ.. నగదు ప్రవాహాన్ని సృష్టించాలి, ఆ నగదు ప్రవాహాన్ని ఉపయోగించి కొత్త ఆస్తులను కొనుగోలు చేయాలని అని కియోసాకి తెలిపారు. బిట్‌కాయిన్ అమ్మకం ద్వారా తనకు వచ్చిన డబ్బును రెండు రంగాలలో పెట్టుబడి పెట్టనున్నట్లు కియోసాకి వెల్లడించారు. రెండు సర్జరీ కేంద్రాలను కొనుగోలు చేయడం, బిల్‌బోర్డ్ వ్యాపారం. ఈ పెట్టుబడి వచ్చే ఫిబ్రవరి నుండి నెలకు దాదాపు 27,500 డాలర్లు పన్ను లేకుండా సంపాదిస్తుందని ఆయన అంచనా వేశారు. ఈ కొత్త ఆదాయాన్ని తన మునుపటి రియల్ ఎస్టేట్ ఆదాయాలకు జోడించినప్పుడు, తన మొత్తం నెలవారీ నగదు ప్రవాహం నెలకు లక్షల డాలర్లకు చేరుకుంటుందని ఆయన అన్నారు. తన పోస్ట్‌లో బిట్‌కాయిన్ పట్ల తనకు నేటికీ అంతే నమ్మకం ఉందని పేర్కొన్నారు. తన కొత్త ఆదాయంతో మళ్లీ బిట్‌కాయిన్ కొనడం ప్రారంభిస్తానని ఆయన అన్నారు. రాబర్ట్ కియోసాకి తన పోస్ట్‌లో పెట్టుబడి నుండి ఆదాయాన్ని సృష్టించడం, ఆ ఆదాయాన్ని ఉపయోగించి మరిన్ని ఆస్తులను కొనుగోలు చేయడం వంటి విలువైన విషయాన్ని వెల్లడించారు.

# పిల్లల ప్రైవేట్ వీడియోలంటూ భయపెట్టి.. వృద్ధ దంపతుల నుంచి రూ.1.40 కోట్లు కాజేశారు!



విదేశాల నుంచి వచ్చిన ఓ వృద్ధ దంపతులు వర్చువల్ అరెస్ట్ స్కామ్‌కు గురై రూ.1.4 కోట్లు కోల్పోయారు. ముంబై క్రైమ్ బ్రాంచ్ అధికారులమని నమ్మించి, పిల్లల ప్రైవేట్ వీడియోలు, మనీలాండరింగ్ ఆరోపణలతో బెదిరించారు. కేరళలో జరిగిన ఈ భారీ సైబర్ మోసంలో, బాధితులను బెయిల్ కోసం డబ్బులు బదిలీ చేయాలని బలవంతం చేశారు. పిల్లల ప్రైవేట్ వీడియోలంటూ భయపెట్టి.. వృద్ధ దంపతుల నుంచి రూ.1.40 కోట్లు కాజేశారు! విదేశాల నుంచి వయసు మళ్లిన భార్యాభర్తలు ఇటీవలె ఇండియాకు వచ్చారు. వారు వచ్చిన కొన్ని రోజులకే వారికి ఓ ఫోన్ కాల్ వచ్చింది. ముంబై క్రైమ్ బ్రాంచ్ నుంచి మాట్లాడుతున్నామంటూ.. మీ పిల్లల ప్రైవేట్ వీడియోలు ఉన్నాయని, అలాగే మీ భార్య పేరుతో రిజిస్టర్ అయిన ఓ ఫోన్ నంబర్‌తో సైబర్ క్రైమ్ జరుగుతుందంటూ భయపెట్టారు. దీంతో హడలిపోయిన ఆ వృద్ధ దంపతులకు ఏం చేయాలో కూడా అర్థం కాలేదు. తమకు ఫోన్ చేసిన వాళ్లు ఏం చెబితే అది చేసుకుంటూ పోయారు. అలా ఏకంగా రూ.1.4 కోట్లు నష్టపోయారు. ఈ మోసం కేరళలోని కేరళలోని పతనంతిట్టలో చోటు చేసుకుంది. వర్చువల్ అరెస్ట్ పేరుతో ఈ భారీ మోసం జరిగింది. ఈ కేసుకు సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.. మల్లపల్లిలోని కిజక్కేల్ హౌస్‌కు చెందిన డేవిడ్ పి.మాథ్యూ, అతని భార్య షిర్లీ ఇటీవలె అబుదాబి నుంచి వచ్చారు. ఈ క్రమంలోనే వారికి ముంబై క్రైమ్ బ్రాంచ్ అధికారులం అంటూ మోసగాళ్ళు ఫోన్ చేశారు. మీ పిల్లల అశ్లీలత, మనీలాండరింగ్ వంటి తీవ్రమైన నేరాలలో పాల్గొన్నారని ఆరోపించారు. షిర్లీ పేరు మీద రిజిస్టర్ అయిన ఫోన్ నంబర్ ద్వారా అభ్యంతరకరమైన కంటెంట్‌ను ప్రసారం చేస్తున్నారని, చెంబూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని చెప్పి మోసగాళ్ళు ఆ జంటను బెదిరించారు. వెంటనే బెయిల్ డబ్బును బదిలీ చేయకపోతే, అరెస్టు చేస్తామని హెచ్చరించారు. సైబర్ క్రైమ్ కేసులో వారు ఇప్పుడు "వర్చువల్ అరెస్ట్"లో ఉన్నందున, ఎవరితోనూ మాట్లాడవద్దని నమ్మించారు. వ్యాపారవేత్త నరేష్ గోయల్ కు సంబంధించిన బ్యాంకు ఖాతా నుంచి షిర్లీ ఖాతా కింద రూ.20 లక్షలు బదిలీ అయ్యాయని, సీబీఐ, ఈడీ వారి లావాదేవీలను పర్యవేక్షిస్తున్నాయని మరో వ్యక్తి ఫిర్యాదు చేయడంతో వారి భయాన్ని మరింత పెంచింది.

# క్రెడిట్ కార్డు బిల్లును ఈఎంఐలోకి మారుస్తున్నారా..? లాభ, నష్టాలు ఇవే..




క్రెడిట్ కార్డు బిల్లు కట్టలేక చాలామంది ఇబ్బందులు పడుతూ ఉంటారు. అలాంటివారు బిల్లును ఈఎంఐ రూపంలోకి మారుస్తారు. ఇలా మార్చడం వల్ల బిల్లు తగ్గుతుందని, వాయిదాల రూపంలో కట్టవచ్చని అనుకుంటారు. ఇలా చేయడం వల్ల లాభ, నష్టాలు ఏంటి? అనే వివరాలు చూద్దాం. ఈ మధ్య అందరూ క్రెడిట్ కార్డ్ వాడుతున్నారు. క్రెడిట్ కార్డ్ లేనివారంటూ ఎవరూ కనిపించడం లేదు. ఉద్యోగులు, వ్యాపారవేత్తలు అనే సంబంధం లేకుండా సామాన్యుల నుంచి వ్యాపారవేత్తల వరకు ప్రతీఒక్కరూ క్రెడిట్ కార్డ్ వాడుతున్నారు. అంతలా క్రెడిట్ కార్డ్ వినియోగం అనేది పెరిగిపోయింది. బ్యాంకులు కూడా తమ ఆదాయాన్ని పెంచుకునేందుకు క్రెడిట్ కార్డులను తెగ జారీ చేస్తున్నాయి. కస్టమర్లకు ఫోన్ చేసి మరీ క్రెడిట్ కార్డు తీసుకుంటే అనేక డిస్కౌంట్స్ ఇస్తామంటూ ఆఫర్లు మీద ఆఫర్లు ఇస్తున్నాయి. ఈ ఆఫర్లకు ఆశపడి క్రెడిట్ కార్డు తీసుకునేవారు కూడా ఉన్నారు. అయితే క్రెడిట్ కార్డువాడేవారు చాలామంది బిల్లు కట్టలేక.. ఆ బిల్లును ఈఎంఐ రూపంలోకి మార్చుకుంటారు. ఇలా మార్చుకోవడం వల్ల ఎలాంటి నష్టాలు ఉంటాయి..? బిల్లును ఈఎంఐ రూపంలో కి మార్చుకోవడం వల్ల సిబిల్ స్కోర్ ఎఫెక్ట్ అవుతుందా అనే విషయాలు చూద్దాం.

### సిబిల్ స్కోర్ పెరిగే అవకాశం

బిల్లును ఈఎంఐగా మార్చుకున్నప్పుడు.. టైమ్ ప్రకారం ఈఎంఐ చెల్లించాలి. ఇలాంటి సమయంలో మీ సిబిల్ స్కోర్ పెరుగుతుంది. అంతేకాకుండా క్రెడిట్ యుటిలైజేషన్ రేషియా పెరగకుండా చూసుకోవాలి. ఈ రేషియా 30 శాతంగా ఉంటుంది. దీనిని మించి మీరు ఖర్చు చేస్తే సిబిల్ స్కోర్ పడిపోతుంది. ఇక మీరు ఈఎంఐగా మార్చుకోవడం వల్ల బిల్లు చెల్లించాల్సిన సమయం కూడా పెరుగుతుంది.

### నష్టాలు ఇవే

బిల్లును ఈఎంఐ రూపంలోకి మార్చుకున్నందుకు ప్రాజెసింగ్ ఫీజ్, జీఎస్టీతో పాటు ఇతర ఫీజులు చాలా ఎక్కువగా ఉంటాయి. ఈ ఛార్జీలను మీ క్రెడిట్ కార్డు నుంచే బ్యాంకులు తీసుకుంటాయి. ఈఎంఐలు సకాలంలో చెల్లించకపోతే లేట్ ఫీజులు భారీగా ఉంటాయి. వీటిని గమనించుకుని క్రెడిట్ కార్డ్ బిల్లును ఈఎంఐ రూపంలోకి మార్చుకోవాలి. అవగాహన లేకుండా మార్చుకుంటే మీకే నష్టం జరుగుతుంది.

# గుడ్ న్యూస్.. త్వరలో కూత పెట్టనున్న వందే భారత్ స్లీపర్ రైళ్లు.. డేట్ ఫిక్స్..



వందే భారత్ రైళ్లు ఇండియాలో విజయవంతం కావడం, ప్రయాణికుల రద్దీ పెరుగుతుండటంతో స్లీపర్ రైళ్లను కూడా తెచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం గత కొన్నేళ్లుగా ప్రయత్నాలు చేస్తోంది. వీటి తయారీ వేగంగా జరుగుతుండగా.. త్వరలోనే ప్రయాణికులకు అందుబాటులోకి రానున్నాయి. ఆ వివరాలు ఏంటో చూద్దాం.వందే భారత్ రైళ్లు ప్రస్తుతం దేశవ్యాప్తంగా సేవలు అందిస్తున్న విషయం తెలిసిందే. విడతల వారీగా ప్రధాన నగరాలన్నింటికీ ఈ సేవలను కేంద్రం ప్రవేశపెట్టింది. వందే భారత్ రైళ్ల రాకతో లగ్జరీతో పాటు వేగంగా ప్రయాణం చేయగలిగే సదుపాయం ప్రజలుకు అందుబాటులోకి వచ్చింది. అయితే ప్రస్తుతం నడుస్తున్న వందే భారత్ ట్రైన్లలో ఛైర్ కార్, నార్మల్ సిట్టింగ్ మాత్రమే అందుబాటులో ఉంటుంది. స్లీపర్ క్లాస్ ప్రస్తుతం సర్వీసులు అందిస్తున్న వందే భారత్ ట్రైన్లలో అందుబాటులో లేదు. అయతే త్వరలో స్లీపర్ క్లాస్ ట్రైన్లు కూడా అందుబాటులోకి రానున్నాయి.ఈ డిసెంబర్‌లో వందే భారత్ స్లీపర్ రైళ్లను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. ఈ మేరకు రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ క్లారిటీ ఇచ్చారు. మొదటి ప్రొటోటైప్ స్లీపర్ రైళ్లల్లో కొన్ని సమస్యలు గుర్తించగా.. వాటిల్లో మార్పులు చేస్తున్నారు. వీటి సరిచేసిన తర్వాత మెరుగైన నాణ్యతతో స్లీపర్ రైళ్లు రాబోతున్నట్లు ఆయన చెప్పారు. ప్రయాణికులకు మెరుగైన సౌకర్యం, అత్యంత ప్రమాణాలతో కూడిన ప్రయాణం అందించేందుకు ఒక్క చిన్న నిర్లక్ష్యం కూడా లేకుండా తీర్చిదిద్దుతున్నట్లు స్పష్టం చేశారు.

# తక్కువ ధరకే సరికొత్త ఇయర్ బడ్స్.. ఎంతసేపు పెట్టుకున్నా ఇబ్బందే ఉండదు..




మార్కెట్లోకి ఇటీవల కొత్త కొత్త ఇయర్ బడ్స్ వస్తున్నాయి.అత్యాధునిక ఫీచర్లు వీటిల్లో ఉంటున్నాయి. సాధారణంగా ఇయర్స్ బడ్స్ ఎక్కువసేపు వాడితే చెవికి కాస్త ఇబ్బందిగా ఉంటుంది. అలాంటి ప్రాబ్లం లేకుండా తాజాగా ఒక కంపెనీ స్కిన్ ఫ్రెండ్లీ ఇయర్ బడ్స్‌ను మార్కెట్లోకి తెచ్చింది.ఇయర్స్ బడ్స్‌ను ఇటీవల ఎక్కువమంది వాడుతున్నారు. సింపుల్‌గా ఉండటంతో పాటు ట్రెండీగా ఉండటంతో స్మార్ట్‌ఫోన్ ఉపయోగించేవారందరూ ఇయర్స్ బడ్స్‌ను కొనుగోలు చేస్తున్నారు. ఏఐ టెక్నాలజీ, వాయిస్ అసిస్టెంట్, నాయిస్ క్యాన్సలేషన్ అంటూ అనేక ఫీచర్లతో ఇయర్ బడ్స్ వినియోగదారులను ఆకర్షిస్తున్నాయి. తాజాగా సెన్‌హైజర్ అనే కంపెనీ సౌండ్‌ప్రొటెస్ ప్లస్ ఇయర్ బడ్స్‌ను భారత్‌లో లాంచ్ చేసింది. దీని ధర ఎంత..? ఎలాంటి ఫీచర్లు ఉన్నాయి? అనే వివరాలు చూద్దాం. సాధారణంగా ట్రాఫిక్, ట్రావెలింగ్ సమయంలో డిస్టబెన్స్ వల్ల ఇయర్ బడ్స్‌లో వాయిస్ సరిగ్గా వినబడదు. కానీ సౌండ్‌ప్రొటెస్ ప్లస్ ఇయర్ బడ్స్ అలాంటి పరిస్థితుల్లో కూడా వాయిస్ క్లియర్‌గా వినిపించే ఫీచర్ తీసుకొచ్చారు. మూడు ఫిల్టర్లతో ఈ ఇయర్ బడ్స్‌ను ప్రవేశపెట్టారు.

# కాలేయానికి ట్రాన్స్‌ప్లాంటేషన్ భరోసా

సాధారణంగా ఏదైనా ఒక శరీర భాగంలో కణాలు దెబ్బతింటే.. మళ్లీ అభివృద్ధి చేసుకోగల శక్తి ఆ అవయవాలకు ఉండదు. చర్మం తరువాత ఒక్క కాలేయానికి మాత్రమే ఆ సామర్థ్యం ఉంది. కాలేయంలో దాదాపు 70 శాతం దెబ్బతిన్నా.. తక్కిన భాగంతోనే తన విధులన్నిటినీ నిర్వహించగలుగుతుంది. అంతేకాదు, ఆ విధంగా దెబ్బతినడానికి కారణమైన అలవాట్లు, పరిస్థితులను మార్చుకోగలిగితే.. దెబ్బతిన్న భాగాన్ని కూడా తిరిగి ఆరోగ్యంగా మార్చుకునే శక్తి కాలేయానికి ఉంది. వ్యక్తి మరణించే వరకూ ఈ విధమైన పునరుత్పాదక శక్తి కలిగి ఉండటం కాలేయం గొప్పదనం. కాలేయం మనిషికి మంచి మిత్రుడు. తనకు నష్టం కలిగిస్తున్న అలవాట్లు, వ్యాధులను గుర్తించి సరిచేసుకోవడానికి ఎంతో అవకాశం ఇస్తుంది. అయితే కాలేయ కణాలు మొత్తం దెబ్బతిన్నప్పుడు మాత్రం పరిస్థితి పూర్తిగా చేజారిపోతుంది. కాలేయానికి ఉన్న ప్రత్యేక శక్తి కూడా పనికి రాకుండా పోతుంది. కాలేయం రకరకాల వ్యాధుల వల్ల దెబ్బతింటుంది. వ్యాధులు, మద్యపానం వంటి అలవాట్ల వల్ల దెబ్బతిన్నా.. తొలిదశలో యథావిధిగా పనిచేస్తుంది. కానీ, వ్యాధులను నిర్లక్ష్యం చేసినా, నష్టం కలిగించే అలవాట్లను కొనసాగించినా.. లివర్ ఒక్కసారిగా కుప్పకూలిపోతుంది.

### కాలేయానికి వచ్చే వ్యాధులు

విపరీతమైన, దీర్ఘకాలపు మద్యపానం (నాలుగైదేండ్ల కన్నా ఎక్కువ), హెపటైటిస్ బి, సి వైరస్ ఇన్‌ఫెక్షన్ల వల్ల ఎక్కువ మందికి కాలేయ వ్యాధులు వస్తున్నాయి. ఈ కారణాల వల్ల మొదట కామెర్ల వ్యాధి సోకుతుంది. వ్యాధిని గుర్తించి వెంటనే చికిత్స చేయించుకోని పక్షంలో అది కాస్తా ముదిరి కాలేయం పనితీరు తీవ్రంగా దెబ్బతింటుంది. వీటిలో హెపటైటిస్ ఎ, ఇ వైరస్‌ల వల్ల వచ్చే కామెర్లు చాలా ప్రమాదకరం. దీనిలో హఠాత్తుగా కామెర్ల వ్యాధి సోకి ప్రాణాలకే ప్రమాదం ఏర్పడుతుంది. కలుషితమైన నీళ్లు, తిండి వల్ల ఈ తీవ్రమైన హెపటైటిస్ ఎ, ఇ వైరస్‌లు శరీరంలోకి చేరుతుంటాయి. చాలాకాలంపాటు మితిమీరి మద్యపానం చేయటం వల్ల కాలేయం తీవ్రంగా దెబ్బతింటుంది. లివర్ సిరోసిస్ వ్యాధి వస్తుంది. ఊబకాయం కూడా కాలేయ వ్యాధులకు కారణం అవుతున్నది. ఫ్యాట్ సిరోసిస్ లేదా నాన్ ఆల్కహాలిక్ స్టియటోనాష్ ఏర్పడుతుంది. ప్రస్తుతం కాలేయ సమస్యలతో వస్తున్న వారిలో దాదాపు సగం మందిలో ఈ ఫ్యాట్ సిరోసిస్ వ్యాధే కనిపిస్తున్నది. ఫ్యాట్ సిరోసిస్ బి (చివరి), సి చైల్డ్ స్టేజ్‌లో కాలేయ కణాలు చాలా వరకు పనిచేయలేని స్థితికి చేరుకుంటాయి. పిల్లల్లో కనిపిస్తున్న కాలేయ వ్యాధులు చాలా వరకు పుట్టుకతో వస్తున్నవే. శరీర ధర్మక్రియలకు సంబంధించినవే! విల్సన్ డిసీజ్, బైల్ డకట్స్ లేకపోవటం, కణితుల లాంటి సమస్యలు కూడా ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఈ రకమైన సమస్యలు ఉన్న పిల్లలకు భవిష్యత్తులో కాలేయం పూర్తిగా పనిచేయలేని స్థితికి చేరుకుంటుంది. వ్యాధులతో కాలేయం దెబ్బతినటం అత్యంత ప్రమాదకరమైన అనారోగ్య పరిస్థితిని సృష్టిస్తుంది. అయితే అది వ్యాధుల బారినపడకుండా జాగ్రత్త పడేందుకు అవకాశమూ ఉంది. కాలేయంలో తలత్తే సమస్యలను ముందుగానే గుర్తించగలిగితే శస్త్రచికిత్స అవసరం లేకుండా, కేవలం మందులతో వ్యాధిని నయం చేయవచ్చు. కానీ, నిర్లక్ష్యం చేస్తే మాత్రం ఊహించనంత వేగంగా పరిస్థితి చేజారే ప్రమాదం ఉంది. అయితే, కాలేయం అసాధారణ పని సామర్థ్యం కారణంగా వ్యాధులు సోకినాడ లక్షణాలు వెల్లడి కావటానికి పది నుంచి ఇరవై సంవత్సరాల సమయం కూడా పడుతుంది. సుదీర్ఘమైన ఈ సమయంలో కాలేయ కణాలు క్రమంగా మృతి చెందుతూ ఉంటాయి. దీంతో లివర్ స్కార్ (మచ్చలు లేదా సిరోసిస్) ఏర్పడుతుంటుంది. ఈ స్కార్ పూర్తిగా కాలేయాన్ని కప్పేసినప్పుడు రోగ లక్షణాలు స్పష్టంగా బయటపడతాయి. అప్పటికే వ్యాధి ముదిరిపోతుంది. కాలేయ క్యాన్సర్‌కు దారితీయగల



ప్రమాదం ఉన్న (దీర్ఘకాల మద్యపానం, వైరస్ వ్యాధులు సోకినవారు, ఫ్యాటీలివర్ వ్యాధి ఉన్న వారు) ఈ లక్షణాలు పూర్తిగా బయటపడే దాకా వేచి ఉండకుండా ముందస్తుగా పరీక్షలు చేయించుకుంటూ ఉండాలి. రక్తపరీక్ష, ఫైబ్రోస్కాన్ (ట్రాన్సియంట్ ఎలాస్టోగ్రఫీ) చేయించుకోవటం ద్వారా కాలేయ క్యాన్సర్‌ను తొలి దశలోనే గుర్తించవచ్చు. వ్యాధుల వల్ల కాలేయానికి జరిగిన నష్టాన్ని బట్టి దాని తీవ్రతను మూడు స్థాయిలుగా గుర్తిస్తారు. వీటిని ఎ, బి, సి 'చైల్డ్ పగ్ స్టేజెస్' అంటారు. 'ఎ' చైల్డ్ స్థాయిలోనే డాక్టర్ వద్దకు రాగలిగితే మందులతో, అలవాట్లలో మార్పులతో చికిత్స చేసి పూర్తి సాధారణ పరిస్థితిని పునరుద్ధరించవచ్చు.

మొదటి రెండు (ఎ, బి చైల్డ్ స్టేజెస్)స్థాయిల్లోనూ కాలేయం చాలా వరకు తిరిగి కోలుకోవడానికి అవకాశాలు ఉంటాయి. కాలేయం పరిస్థితి పూర్తిగా దిగజారిన దశతో పోలిస్తే ఈ మొదటి దశలో చికిత్సకు అయ్యే ఖర్చు కేవలం పది శాతాన్ని మించదని అంచనా. దురదృష్టవశాత్తు మనదేశంలో కాలేయ వ్యాధిగ్రస్తులలో అత్యధికులు 'బి' నుంచి 'సి' చైల్డ్ స్టేజీకి మారేక్రమంలో, 'సి' చివరి దశలో ఆస్పత్రులకు వస్తున్నారు. కాలేయ క్యాన్సర్ అంటే ఇదివరకు 90 శాతం మందికి మరణమే అనే భావన ఉండేది. కానీ, ఇప్పుడు పరిస్థితి మారింది. ఇందుకు అవసరమైన అత్యాధునిక శస్త్ర చికిత్స, సర్జరీలతో క్యాన్సర్ కణితులను విజయవంతంగా తొలగించటం సాధ్యమవుతున్నది. క్యాన్సర్ కణితి 3–5 సెం.మీ. వరకూ ఉంటే ఆర్‌ఎఫ్‌ఏ, టీఏసీఈ లాంటి సర్జరీయేతర చికిత్స చేస్తారు. వీరిలో 90 శాతం మంది కోలుకుంటారు. అయితే వీరికి రెండు, మూడేండ్లలో మళ్లీ క్యాన్సర్ వచ్చే అవకాశం ఉంటుంది. అందువల్ల క్రమం తప్పకుండా డాక్టర్‌కు చూపించుకుంటూ ఉండాలి. అవసరమైనపుడు ఆ చికిత్సలను కొనసాగించి క్యాన్సర్ కణితులను అదుపుచేస్తారు. 'బి' నుంచి తరువాతి స్థాయికి మారుతున్న స్థితిలో వచ్చిన వారికి, 'సి' చైల్డ్ స్థాయి పూర్తిగా ముదరని దశలో వచ్చిన వారికి కాలేయ మార్పిడి చేసి రక్షించవచ్చు. ఇటువంటి కేసులలో కాలేయ మార్పిడి సర్జరీలు 95 శాతం దాకా విజయవంతం అవుతున్నాయి.

### కాలేయ మార్పిడి


ఇటీవలి సంవత్సరాలలో కాలేయ వ్యాధుల చికిత్స అత్యాధునికతను సంతరించుకుంది. వ్యాధి నిర్ధారణ పరీక్షలు, శక్తిమంతమైన మందులు, కచ్చితమైన శస్త్రచికిత్సలు అందుబాటులో ఉన్నాయి. ఇవన్నీ విజయవంతం అవుతుండటంతో కాలేయ వ్యాధుల నుంచి బయటపడగలం అన్న నమ్మకం కలిగిస్తున్నాయి. వ్యాధుల వల్ల కాలేయం పూర్తిగా పనిచేయలేని స్థితికి చేరుకున్నప్పుడు వ్యక్తి ప్రాణాలను కాపాడేందుకు కాలేయ మార్పిడి ఒక్కటే మార్గం అవుతున్నది. ఈ ప్రక్రియలో దెబ్బతిన్న కాలేయాన్ని తీసివేసి, దాని స్థానంలో ఆరోగ్యకరమైన ఇంకో కాలేయాన్ని అమర్చుతారు. దీనిలో దాత నుంచి మొత్తం కాలేయాన్ని గానీ, కొంత భాగాన్ని గానీ సేకరించి అమరుస్తారు. చాలా సందర్భాలలో అవయవదానానికి అంగీకరించిన వ్యక్తి మృతి చెందిన వెంటనే సేకరించిన కాలేయంతోనే కాలేయ మార్పిడి సర్జరీలు చేస్తుంటారు. కొన్ని సందర్భాలలో సజీవులైన వారు కూడా దాతలుగా ఉంటున్నారు. రక్తం గ్రూపు కలిసిన కుటుంబ సభ్యులు, సమీప బంధువులు తమ ఆప్తులను రక్షించుకునేందుకు తమ కాలేయంలో నాలుగో వంతు భాగాన్ని దానం చేస్తున్నారు. ఈ విధంగా కాలేయంలో కొంత భాగాన్ని పంచుకున్నప్పటికీ దాతలు తక్కిన కాలేయ భాగంతో ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపగలుగుతున్నారు. కోల్పోయిన భాగాన్ని పునర్నిర్మించుకోగల శక్తి ఉన్నందున కొద్ది వారాలలోనే దాత కాలేయం పూర్వ పరిమాణానికి పెరుగుతుంది. అంటే దాత తాను పంచుకున్న కాలేయ భాగాన్ని తిరిగి అభివృద్ధి చేసుకోగలుగుతారు. అదే సమయంలో స్వీకర్తలో కూడా కాలేయం పూర్తిస్థాయికి ఎదుగుతుంది. కాలేయానికి ఉన్న ఈ అద్భుతమైన సామర్థ్యం వల్ల ఏ వ్యక్తి అయినా కాలేయాన్ని దానం చేయటానికి వీలు కలుగుతున్నది. అయితే, ఆ వ్యక్తి రక్తం గ్రూప్, ఆరోగ్య పరిస్థితిని పరిశీలించిన తరువాత అది స్వీకర్తకు సరిపోతుందా, లేదా అని నిర్ధారిస్తారు. మద్యపానానికి, మత్తుమందుల (డ్రగ్స్)కు అలవాటు పడినా, సంక్రమణ వ్యాధులు (ఇన్‌ఫెక్షన్లు) సోకినా, గుండె–ఊపిరితిత్తులు–నాడీ సంబంధిత వ్యాధులు ఉన్నా.. అలాంటి వారు కాలేయం దానానికి పనికిరారు. ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేనివాళ్లు, యాభై ఏండ్లలపు వయసున్న రక్త సంబంధీకులు ఎవరైనా కాలేయ దానం చేయవచ్చు. కాలేయ దాతలు దీర్ఘకాలంలో ఎలాంటి మందులు వాడాల్సిన అవసరం రాదు. బంధువుల్లో దాతలు ఎవరూ ముందుకురాని పక్షంలో లేదా ఆరోగ్యపరంగా అర్హతలు లేనట్లయితే కాలేయ మార్పిడి అవసరమైన వారు 'జీవన్ దాన్' పథకం కింద పేరు నమోదు చేయించుకోవాల్సి ఉంటుంది. అంటే కాలేయ మార్పిడికి రెండు పద్ధతులు ఉన్నాయన్నమాట. మొదటిది, మరణించిన దాత (కెడావరిక్ డోనార్) దేహం నుంచి సేకరించిన దానిని అవసరమైన వారికి అమర్చటం. బ్రెయిన్ డెడ్ (మెదడు మాత్రం మరణించి) వెంటిలేటర్‌పై ఆధారపడిన వ్యక్తి శరీరంలోని ఇతర అవయవాలన్నీ జీవించే ఉంటాయి. వెంటిలేటర్ తొలగిస్తే ప్రాణం పోతుంది. అటువంటి వ్యక్తి నుంచి కాలేయాన్ని తొలగించి కాలేయ మార్పిడి అవసరమై ఎదురుచూస్తున్న వ్యక్తికి అమరుస్తారు. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వ నిర్వహణలో ఉన్న 'జీవన్ దాన్' సంస్థలో పేరు నమోదు చేసుకుని తమవంతు వచ్చేంత వరకూ వేచి చూడాల్సి ఉంటుంది. ఇక రెండో పద్ధతి ఆరోగ్యకరమైన కాలేయం ఉన్న వ్యక్తి ఎవరైనా తన కాలేయంలోని కొంత (దాదాపు 25 శాతం) దానం చేయటం. మార్పిడికి కాలేయం అందుబాటులోకి వచ్చిన వెంటనే వ్యాధిగ్రస్తుడిని ఆపరేషన్‌కు సిద్ధంచేస్తారు. బంధువు (లైవ్ డోనర్) నుంచి కాలేయం తీసుకుంటున్న పక్షంలో వేర్వేరు ఆపరేషన్ థియేటర్లలో ఒకేసారి ఇద్దరికీ సర్జరీ చేస్తారు. బ్రెయిన్ డెడ్ నుంచి కాలేయం సేకరిస్తున్నట్లయితే.. ఆ కాలేయం రాగానే శస్త్రచికిత్స మొదలుపెడతారు. కాలేయ మార్పిడి ఆపరేషన్ పూర్తికావడానికి నాలుగు నుంచి పద్నాలుగు గంటల వరకూ సమయం పడుతుంది. డాక్టర్ల బృందం ఒకటి వ్యాధిగ్రస్తుడి శరీరం నుంచి పనిచేయని కాలేయాన్ని తొలగిస్తుంటే, మరో వైద్యుల బృందం మంచి కాలేయాన్ని మార్పిడికి సిద్ధం చేస్తుంటుంది. ఇవి పూర్తికాగానే ఆరోగ్యవంతమైన కాలేయాన్ని రోగికి అమర్చే సర్జరీ జరుగుతుంది.

# బరువెక్కువా.. భద్రం!

ఊబకాయం.. అనేక అనర్థాలకు దారి తీస్తుంది. అధిక బరువుతో బాధపడేవారు ఫ్లూ, న్యుమోనియా వంటి వ్యాధులకు గురై మరణించే అవకాశం 70 శాతం అధికంగా ఉంటుందట. ది లాన్సెట్ జర్నల్‌లో ప్రచురితమైన అధ్యయనం ఈ విషయాన్ని బయటపెట్టింది. యూకే, ఫిన్లాండ్ పరిశోధకులు తాజాగా ఓ అధ్యయనం నిర్వహించారు. యూకే బయోబ్యాంక్, ఫిన్నిష్ ట్విన్ కోహోర్ట్ నుంచి 5,40,000 మందికి చెందిన హెల్త్ డేటాను విశ్లేషించారు. ఈ సందర్భంగా అధిక బరువుతో ఉన్నవారు ఆసుపత్రిలో చేరడానికి, అంటు వ్యాధులతో మరణించడానికి 70 శాతం అధిక అవకాశం ఉన్నట్లు గుర్తించారు. ఇక అత్యంత తీవ్రమైన ఊబకాయం ఉన్నవారు.. మూడురెట్లు ప్రమాదాన్ని ఎదుర్కొంటున్నట్లు చెప్పారు.

**2023లో అంటువ్యాధుల వల్ల మరణించిన 54 లక్షల మందిలో 10.8 శాతం**


(6 లక్షల) మంది.. ఊబకాయ బాధితులేనట! బరువును నియంత్రణలో ఉంచుకోలేని వ్యక్తులు తీవ్ర అనారోగ్యానికి గురికావడం, విస్తృతశ్రేణి అంటు వ్యాధుల వల్ల చనిపోయే అవకాశం గణనీయంగా ఉన్నదని పరిశోధకులు వెల్లడిస్తున్నారు. ఇక ఊబకాయ బాధితులకు టైప్–2 డయాబెటిస్, గుండె సంబంధిత వ్యాధులు రావడానికి కూడా ఆస్కారం ఎక్కువే! ఇవే కాకుండా, వివిధ రకాల క్యాన్సర్లు సోకడానికీ స్థూలకాయమే కారణమని పలు నివేదికలు స్పష్టం చేశాయి. ఊబకాయం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి తగ్గడమే కాకుండా, ఊపిరితిత్తుల సామర్థ్యంపైనా ప్రతికూల ప్రభావం పడుతుంది. దీనివల్ల ఇన్ఫెక్షన్లు సోకినప్పుడు పరిస్థితి త్వరగా విషమించే అవకాశం ఉంటుంది. అంతేకాకుండా, ఊబకాయం వల్ల శరీరంలో క్రానిక్ ఇన్‌ఫ్లమేషన్ అధికంగా ఉంటుంది. ఇది వైరస్‌లతో పోరాడే శరీర సామర్థ్యాన్ని



తగ్గిస్తుంది. అధిక బరువు వల్ల ఊపిరితిత్తుల మీద ఒత్తిడి పెరిగి, గాలి పీల్చుకోవడం కూడా కష్టమవుతుంది. ఇది న్యుమోనియా వంటి స్థితిలో మరింత ప్రమాదకరంగా పరిణమిస్తుంది. కాబట్టి, ఊబకాయ బాధితులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం అవసరమని పరిశోధకులు సూచిస్తున్నారు. ఫ్లూ టీకాలను సకాలంలో తీసుకోవడం వల్ల ప్రమాద తీవ్రతను తగ్గించుకోవచ్చని చెబుతున్నారు. పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా రోగనిరోధక శక్తిని పెంచుకోవాలనీ, బరువు తగ్గడానికి క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలని అంటున్నారు. మొత్తంగా శరీరంతోపాటు ఆరోగ్యంపైనా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచిస్తున్నారు.

# అవిసె గింజలను 30 రోజుల పాటు తిని చూడండి.. శరీరంలో ఎలాంటి మార్పులు వస్తాయో గమనించండి..

అనేక పోషకాలను కలిగిన గింజల్లో అవిసె గింజలు ఒకటి. వీటిని సూపర్ ఫుడ్స్ అని కూడా పిలుస్తారు. ఈ గింజలు అనేక రకాల పోషకాలతో నిండి ఉంటాయి. ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు, విటమిన్లు, ఖనిజాలు, ఫైబర్ వీటిలో పుష్కలంగా ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడడం, జీర్ణక్రియ పనితీరు పెరగడం, రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉండడం వంటి అనేక ప్రయోజనాలు శరీరానికి అందుతాయి. అవిసె గింజలను క్రమం తప్పకుండా ఒక నెల పాటు తీసుకోవడం వల్ల శరీరంలో కలిగే మార్పుల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. అవిసె గింజల వల్ల కలిగే ముఖ్యమైన లాభాల్లో జీర్ణక్రియ మెరుగుపడడం ఒకటి. అవిసె గింజలు ఫైబర్ తో నిండి ఉంటాయి. కనుక వీటిని



తీసుకోవడం వల్ల పేగుల్లో కదలిక ఎక్కువగా ఉంటుంది. మలబద్దకం సమస్య తగ్గుతుంది. వీటిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల క్రమరహిత పేగు నమూనాలతో వచ్చే ఇబ్బందులతో పాటు ఉబ్బరం వంటి సమస్యలు కూడా తగ్గుతాయి. అవిసె గింజల నూనె ప్రతిరోజూ ఒక నెల పాటు అవిసె గింజలను తీసుకోవడం వల్ల హృదయనాళ వ్యవస్థలో గణనీయమైన పెరుగుదల ఉంటుంది. డయాస్టాలిక్, సిస్టోలిక్ ఒత్తిడి తగ్గుతుంది. గుండెపోటు, స్ట్రోక్ వంటి సమస్యలు వచ్చే అవకాశం తక్కువగా ఉంటుంది. అవిసె గింజల్లో ఉండే ఒమెగా 3 కొవ్వు ఆమ్లాలు, లిగ్నన్స్ అని పిలువబడే యాంటీ ఇన్‌ఫ్లామేటరీ ప్లాంట్ రసాయనాలు రక్తనాళాల్లో రక్తప్రవాహాన్ని ప్రోత్సహించడంలో సహాయపడతాయి. ఈ గింజలను తీసుకోవడం వల్ల చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గడంతో పాటు ధమనుల్లో అడ్డంకులు ఏర్పడకుండా ఉంటాయి. అలాగే డయాబెటిస్ లేదా ప్రీడయాబెటిస్ తో బాధపడే వారు భోజనంలో ఒక చెంచా అవిసె గింజల పొడిని తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. ఒకటి నుండి రెండు నెలల పాటు రోజుకు 10 నుండి 20 గ్రాముల అవిసె గింజల పొడిని తీసుకోవడం వల్ల ఫాస్టింగ్ గ్లూకోజ్ స్థాయిలు తగ్గుతాయి. ఇన్సులిన్ సెన్సిటివిటీ పెరుగుతుందని పరిశోధనలు చెబుతున్నాయి. డయాబెటిస్ తో బాధపడే వారిలో రక్తంలో చక్కెర స్థాయిల్లో వచ్చే హెచ్చుతగ్గులను తగ్గించడంలో అవిసె గింజలు ఎంతో సహాయపడతాయని వైద్యులు చెబుతున్నారు. సేంద్రీయ విత్తనాలు

అవిసె గింజల్లో మొక్కల నుండి వచ్చే ఈస్ట్రోజన్ లాంటి సమ్మేళనాలు, లిగ్నన్లు పుష్కలంగా ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల స్త్రీలలో హార్మోన్లు ఉత్తేజింపబడతాయి. మెనోపాజ్ లక్షణాలను తగ్గించడంలో ఇవి ఎంతో సహాయపడతాయి. స్త్రీలు ఈ గింజలను తీసుకోవడం వల్ల హార్మోన్లు సమతుల్యంగా ఉంటాయి. సంతానోత్పత్తి అవకాశాలు మెరుగుపడతాయి. అవిసెగింజలను తీసుకోవడం వల్ల చర్మం, జుట్టు ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఈ గింజలు చర్మానికి మాయిశ్చరైజర్‌లా పని చేస్తాయి. చర్మాన్ని మృదువుగా చేయడంలో, జుట్టు కుదుళ్లను బలంగా చేయడంలో, జుట్టు పెరుగుదలను ప్రోత్సహించడంలో ఈ గింజలు ఎంతో సహాయపడతాయి. అవిసె గింజలను ఒక నెల పాటు తీసుకోవడం వల్ల ఇటువంటి అనేక రకాల ప్రయోజనాలను పొందవచ్చని వైద్యులు చెబుతున్నారు. ఈ గింజలు మొత్తం శరీర ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఎంతగానో సహాయపడతాయని వీటిని ఆహారంలో భాగంగా తప్పకుండా తీసుకునే ప్రయత్నం చేయాలని వైద్యులు సూచిస్తున్నారు.



# కాఫీ.. మరిచిపోనివ్వదు దేన్నీ!

కాఫీ.. ఇది కేవలం ఒక పానీయం మాత్రమే కాదు. కోట్లాది మందికి రోజును ఉత్సాహంగా ప్రారంభించే ఒక ఎనర్జీ డ్రింక్. మధ్యాహ్నం వేళ ఆవరించే మగతను వదిలించుకోవాలన్నా, పని ఒత్తిడి నుంచి ఉపశమనం పొందాలన్నా.. చాలామందికి కాఫీనే మొదటి చాయిస్. అయితే కాఫీ ప్రియులకు ఇప్పుడు సైన్స్ ఒక తీపి కబురు చెప్పింది. రోజూ కాఫీ తాగే అలవాటు ఉన్నవారిలో మతిమరుపు వచ్చే అవకాశాలు తకువగా ఉన్నాయని తాజాగా ఒక పరిశోధనలో తేలింది. ఇది ఏదో ఒకట్రెండు రోజులు చేసిన పరిశోధన కాదు.. ఏకంగా 37 ఏళ్ల పాటు సుమారు 1.3 లక్షల మంది ఆరోగ్య అలవాట్లను పరిశీలించి ఈ నిర్ధారణకు వచ్చారు. వయసు పెరిగే కొద్దీ మెదడు పనితీరు మందగించడం, ఆలోచనా సామర్థ్యం తగ్గడం వంటి న్యూరో డీజెనరేటివ్ సమస్యలను ఎదురోవడంలో కెఫీన్ కీలక పాత్ర పోషిస్తున్నట్లు పరిశోధకులు గుర్తించారు. ఈ అధ్యయనంలో ఒక ఆసక్తికరమైన విషయాన్ని వారు వెల్లడించారు. ఈ ప్రయోజనాలన్నీ కేవలం కెఫీన్ ఉన్న కాఫీ లేదా టీ తాగినప్పుడే కనిపిస్తాయి. కెఫీన్ లేని కాఫీ తాగిన వారిలో ఇలాంటి మార్పులేవీ కనిపించలేదు. కాఫీ తాగని వారితో పోలిస్తే, రోజూ పరిమితంగా తాగే వారికి జ్ఞాపకశక్తి సమస్యలు తకువగా ఉన్నాయని, వారు కాగ్నిటివ్ పరీక్షల్లో మెరుగైన ప్రతిభ కనబరిచారని ఈ నివేదిక వెల్లడించింది. కాఫీ మంచిది కదా అని గంటకో కప్పు తాగేస్తే ప్రయోజనం చేకూరకపోగా, నష్టం వాటిల్లుతుంది. రోజుకు రెండు మూడు కప్పుల కంటే ఎకువ కాఫీ తాగడం వల్ల అదనపు ఆరోగ్య ప్రయోజనాలేమీ ఉండవని వైద్యులు హెచ్చరిస్తున్నారు. దీన్ని ఒక మ్యాజిక్ మందులా కాకుండా ఒక ఆరోగ్యకరమైన అలవాటుగా మాత్రమే చూడాలని సూచిస్తున్నారు. మరోవైపు మెదడు ఆరోగ్యంగా ఉండాలంటే కేవలం కాఫీ తాగితే సరిపోదు. జీవనశైలిలో మార్పులు కూడా ముఖ్యమే. అందుకోసం కంటినిండా నిద్ర పోవడం, పోషకాహారం తీసుకోవడంతోపాటు రోజూ వ్యాయామం చేయాల్సిందేనని నిపుణులు సలహా ఇస్తున్నారు.

## ఒక్క రోజు స్ట్రాంగ్ ఏంటి?.. ఇప్పటికే ఉన్నారు: అనసూయ

అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా టాలీవుడ్ నటి అనసూయ ప్రత్యేక వీడియోను షేర్ చేసింది. ఈ రోజు మీరు ఏం చేయబోతున్నారని చాలామంది అడుగుతున్నారని తెలిపింది. ఈ ఒక్క రోజు కాదు మాత్రమే కాదు.. ప్రతి రోజు మహిళలదే అని అన్నారు. అయితే ఈ రోజు మాత్రం కొంచెం డిఫరెంట్‌గా మాట్లాడతారని తెలిపారు. పురుషులు కూడా మహిళలను ఇబ్బంది పెట్టకుండా.. వారికి అండగా నిలిచి వారితో పాటు మీరు ఎదగాలని అనసూయ హితవు పలికారు. స్ట్రాంగ్ ఉమెన్ ఇప్పటికే చాలామంది ఉన్నారని అనసూయ అన్నారు. ఈ ఒక్క రోజు ఉమెన్ స్ట్రాంగ్ కావాలని చెప్పడం కరెక్ట్ కాదన్నారు. కాగా.. మహిళల విషయంలో అనసూయ ఎప్పుడు స్పందిస్తూనే ఉంటుంది. గతంలో శివాజీ మహిళల దుస్తులపై కామెంట్స్ చేయడంతో అనసూయ గట్టిగానే ఇచ్చిపడేసింది. ఆ తర్వాత శివాజీ సైతం తన మాటలపై క్షమాపణలు చెప్పారు. ఇక సినిమాల విషయానికొస్తే అనసూయ గతేడాది అరి మూవీతో ప్రేక్షకులను అలరించారు.



## హైదరాబాద్‌లో నెట్‌ఫ్లిక్స్.. భారీగా అవకాశాలు




ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ హైదరాబాద్‌లో అతిపెద్ద కార్యాలయం ఏర్పాటు చేసుకుంది. సౌత్ సినిమా పరిశ్రమకు కేంద్రబింధువు కానుంది. ఇక్కడ ప్రపంచస్థాయి వీఎఫ్ఎక్స్ అండ్ వర్చువల్ ప్రొడక్షన్ హౌజ్‌ను ఏర్పాటు చేయడంతో పాటు ఉపాధి కూడా కల్పించనుంది. 'నెట్‌ఫ్లిక్స్ స్టూడియోస్' హైదరాబాద్‌కు రావడంతో టాలీవుడ్ పరిశ్రమలో కొత్త శకం మొదలు అవుతుందని అభిప్రాయపడుతున్నారు. 30వేల చ.అ.విస్తీర్ణంలో ఏర్పాటు అయిన ఈ కార్యాలయాన్ని మార్చి 12న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించనున్నారు. నెట్‌ఫ్లిక్స్ భారత్‌లో అడుగు పెట్టి పదేళ్లు పూర్తి అయింది. ఈ నేపథ్యంలోనే కొత్త కార్యాలయాన్ని ప్రారంభించనుంది. అయితే, ఇప్పటికే ముంబై నుంచి నెట్‌ఫ్లిక్స్ కార్యకలాపాలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఇప్పుడు హైదరాబాద్‌లో రెండో కార్యాలయం అవుతుంది. ఇక నుంచి హైదరాబాద్‌లోనే యానిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్, గేమింగ్ అండ్ కామిక్స్ (ఏవీజీసీ) రంగం మరింత మరింత బలోపేతం కానుందని ప్రభుత్వం భావిస్తోంది. దీంతో ప్రతిభ ఉన్న యువతకు ఉద్యోగావకాశాలు లభించనున్నాయి. హాలీవుడ్ సినిమాలకు సంబంధించిన వీఎఫ్ఎక్స్ సేవలను కూడా ఇక నుంచి హైదరాబాద్ నుంచే కొనసాగనున్నాయి.



## 100 ఎకరాలు ఉంటే చెప్పండి : మీనాక్షి

మన నటీమణీల ఆశలు, కోరికలు కాస్త ఎక్కువగానే ఉంటాయి అని చెప్పవచ్చు. ముఖ్యంగా తమ జీవిత భాగస్వామి విషయంలో ఒక్కొక్కరి కోరికలు ఒక్కోలా ఉంటాయి. కొందరు మంచి మనిషై ఉంటే చాలంటారు. మరికొందరు నా మనసెరిగి నడుచుకోవాలంటారు. ఇంకొందరు తమను గౌరవించే వారై ఉండాలంటారు. కాగా మీనాక్షి చౌదరి ఎలాంటి భర్త కావాలంటున్నారో తెలుసా? తెలిస్తే మీరు షాక్ అవుతారు. మోడలింగ్ రంగం నుంచి వచ్చిన బ్యూటీ ఈ అమ్మడు. తెలుగులో హిట్ చిత్రం ద్వారా కథానాయిక కాగా ప్రేక్షకులను ఆకట్టుకున్న నటి మీనాక్షిచౌదరి. ఇదేవిధంగా తమిళ చిత్ర పరిశ్రమలోకి విజయ్ ఆంటోనీ హీరోగా నటించిన కొలై చిత్రంతో ఎంట్రీ ఇచ్చారు. ఆ తరువాత ఆర్ జే.బాలాజి సరసన సింగపూర్ సెలూన్ చిత్రంలో నటించినా, రాని గుర్తింపు విజయ్‌కి జంటగా నటించిన గోట్ చిత్రంతో వచ్చింది. నిజం చెప్పాలంటే ఆ చిత్రంలో ఈమె పాత్ర పరిమితమే. గోట్ చిత్రం కూడా ఆశించిన స్థాయిలో విజయాన్ని సాధించలేదు . హీరో విజయ్ అన్న ఒక్క పేరు వల్లే నటి మీనాక్షిచౌదరి పేరు పాపులర్ అయింది. ఆ తరువాత దుల్కర్ సల్మాన్‌కు జంటగా నటించిన లక్కీ భాస్కర్ మంచి విజయాన్ని అందించింది. ఆ తరువాత తెలుగులో మహేష్‌బాబుతో కలసి గుంటూరు కారం, వెంకటేశ్‌తో సంక్రాంతికి వస్తున్నాం, తాజాగా అనగనగా ఒక రాజు వంటి సక్సెస్‌ఫుల్ చిత్రాల్లో నటించారు. కాగా ఇటీవల ఒక ఇంటర్వ్యూలో తనకు కాబోయే భర్త ఎలా ఉండాలి అన్న విషయం గురించి ఆమె పెద్ద లిస్టే చెప్పారు. అవి ఏమిటో ఆమె మాటల్లోనే తెలుసుకుందాం. నన్ను పెళ్లి చేసుకునే వ్యక్తి కనీసం 100 ఎకరాల ఆస్తి పరుడై ఉండాలి. వంట తెలిసినవాడై ఉండాలి. బట్టలు ఉతకడం, ఇస్త్రీ చేయడం తెలిసినవారై ఉండాలి. మొత్తం మీద ఇంట్లో అన్ని పనులు చూసుకోవాలి అని మీనాక్షి చౌదరి పేర్కొన్నారు.



## చెమటలు పట్టిస్తున్న ఊర్వశి

బాలీవుడ్ బ్యూటీ ఊర్వశి రౌతేలా గురించి ఎంత చెప్పినా తక్కువే, అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. ఈ చిన్నది తన అందచందాలతో ఎంతో మంది మనసు దోచేస్తుంది.బాలీవుడ్ నటిగా మంచి ఫేమ్ సంపాదించుకుంది ఈ చిన్నది, స్పెషల్ సాంగ్స్ చేస్తూ టాలీవుడ్, బాలీవుడ్‌లో మంచి పాపులారిటీ సొంతం చేసుకుంది.

### నటిగా..

బాలీవుడ్‌లో సినిమాలు చేసినా ఈ ముద్దుగుమ్మకు అంతగా గుర్తింపు రాలేదనే చెప్పాలి. దీంతో తెలుగులో ఐటెం సాంగ్స్ చేస్తూ మంచి క్రేజ్ సొంతం చేసుకుంటుంది.

### ఐటమ్ సాంగ్స్

ప్రస్తుతం ఈ బ్యూటీ బాలీవుడ్‌లో స్టార్ హీరోలతో జతకడుతూనే, టాలీవుడ్‌లో ఐటమ్ సాంగ్స్ చేస్తూ ఫుల్ బిజీ అవుతుంది.

### ఫుల్ బిజీ

ముఖ్యంగా ఈ చిన్నది డాకు మహారాజ్ మూవీలో కీలక పాత్రలో నటించడమే కాకుండా, దబిడి దిబిడే అంటూ కుర్రకారు మనసు దోచేసింది.

### డాకు మహారాజ్

ఈ మూవీలో ఈ అమ్మడు డ్యాన్స్, నటన , అందానికి ప్రతి ఒక్కరూ ఫిదా అయిపోయారు. అదిరి పోయే స్టెప్పులతో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది.

### దబిడి, దిబిడే

ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ చిన్నది, ఏ కాస్త సమయం దొరికినా తన గ్లామర్ ఫొటోస్ షేర్ చేస్తూ, కుర్రకారు మతి పొగుడుతుంది.

### గ్లామర్ ఫొటోస్

తాజాగా ఏంజిల్ లుక్‌లో ఉన్న ఫొటోస్ తన ఇన్‌స్టాలో షేర్ చేసింది ఈ బ్యూటీ. దీంతో ఈ ఫొటో నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.

Printed, Published and Owned by **RAVU RAJITHA,** Printed at **KAKATHIYA PRINTERS,** LN Colony, Uppal IDA, Uppal. **Editor: RAVU NAGI REDDY. RAJAMUDRA PUBLICATIONS,** Peerzadiguda, Medchal - Malkajigiri Dist. Telangana - 98, **RNI NO : TELTEL/2024/86684,** Contact No :98484 83466 9182474575, MAIL ID: rajaamudranews@gmail.com